


# విజయభాను




విశాఖపట్నం, శనివారం 13-10-2018 | VIJAYABHANU DAILY VISAKHAPATNAM EDITION | సంపుటి : 42 సంచిక : 30 పేజీలు : 8 వెల : 1 రూపాయి

## తిత్లీ సహాయక చర్యలు

# ముమ్మరం చేయండి



- తుఫాన్ ప్రభావిత ప్రాంతాల్లో ఏరియల్ సర్వే
- బాధితులకు ఎదురవుతున్న ఇబ్బందులపై ఆరా..
- బియ్యం పంపిణీ.. విద్యుత్ పునరుద్ధరణపై హామీ
- వంశధారకు వరద పోటు
- యుద్ధ ప్రాతిపదికన సహాయక చర్యలు
- సీఎం చంద్రబాబు నాయుడు దగ్గరుండిపర్యవేక్షణ

శ్రీకాకుళం: తిత్లీ తుఫాన్‌తో వణికిపోయిన శ్రీకాకుళం జిల్లా ఇప్పుడిప్పుడే కోలుకుంటోంది. వర్షాలు తగ్గముఖం పట్టడంతో.. సహాయక చర్యలు ముమ్మరం చేశారు అధికారులు. ఇటు ఏపీ సీఎం చంద్రబాబు కూడా రంగంలోకి దిగారు. జిల్లాలో పర్యటిస్తున్న సీఎం.. హెలికాప్టర్ ద్వారా తుఫాన్ ప్రభావిత ప్రాంతాల్లో ఏరియల్ సర్వే నిర్వహించారు. పలాస, కాశీబుగ్గ, ఉద్ధానంతో పాటూ మరికొన్ని ప్రాంతాలను పరిశీలించారు. అనంతరం అధికారులతో సమావేశమై సహాయక చర్యలపై సమీక్ష నిర్వహించారు.

శ్రీకాకుళం జిల్లా ప్రజలకు ఆపద వచ్చిందని.. సహాయక చర్యలు, పునరావాసం కోసం అందరూ కదలాలని పిలుపునిచ్చారు చంద్రబాబు. తుఫాన్ ధాటికి ధ్వంసమైన రోడ్లను మరమ్మతులు చేయాలని అధికారుల్ని ఆదేశించారు. స్తంభాలు, చెట్లు నేలకొరగడంతో విద్యుత్ సరఫరాతో పాటూ సమాచార వ్యవస్థ దెబ్బతిందని.. వాటిని పునరుద్ధరిచేందుకు యుద్ధ ప్రాతిపదికన పనులు చేయాలని సూచించారు. జిల్లాలా సాధారణ పరిస్థితులు వచ్చే వరకు అధికారులకు సెలవులు రద్దు చేశారు.

ప్రతి మండలానికి ఓ సబ్ కలెక్టర్‌కు సహాయక చర్యల బాధ్యతలు అప్పగించారు సీఎం. అలాగే పంటనష్టం, ఆస్తినష్టంపై అంచనాలను రూపొందించాలన్నారు. అధికారులతో సమీక్ష తర్వాత.. సీఎం కవిటి, సోంపేట, కాశీబుగ్గ, పలాసలలో తుఫాన్ ప్రభావిత ప్రాంతాలను పరిశీలించారు. తుఫాన్ బాధితుల తరువాయి 7లో..



## ప్రతీ ఒక్కరూ మహిళలను గౌరవించాలి

### మహిళలకు ప్రముఖుల మద్దతు .. మీ టూ కి మహిళల స్పందన

### కాంగ్రెస్ అధ్యక్షుడు రాహుల్‌గాంధీ



దిల్లీ: భారత్‌లో మీటూ ఉద్యమం ఉప్పెనలా ఎగసిపడుతోంది. తాము ఎదుర్కొన్న లైంగిక వేధింపులను మీటూ ద్వారా బయటపెడుతున్న మహిళలకు ఎంతోమంది ప్రముఖులు మద్దతు తెలుపుతున్నారు. తాజాగా.. కాంగ్రెస్ అధ్యక్షుడు రాహుల్‌గాంధీ ఈ ఉద్యమానికి అండగా నిలిచారు. ప్రతి ఒక్కరూ మహిళలను గౌరవించాలని ఆయన ట్విటర్ ద్వారా కోరారు. మహిళలను ఎంతగా గౌరవించాలనేది ప్రతి ఒక్కరూ నేర్చుకోవాల్సిన సమయం ఇది. మహిళల పట్ల అసభ్యకరంగా ప్రవర్తిస్తున్న వారి జీవితం ముగిసిపోతుంది. దీని పట్ల నేను సంతోషం వ్యక్తం చేస్తున్నాను. సమాజంలో మార్పు రావాలంటే నిజాన్ని నిర్భయంగా, గొంతెత్తి చెప్పాల్సిన అవసరం ఉంది అంటూ రాహుల్‌గాంధీ మీటూ హ్యాష్‌ట్యాగ్ పెట్టి ట్వీట్ చేశారు. బాలీవుడ్ నటి తనుశ్రీ దత్తా పదేళ్ల క్రితం తనను నానాపటేకర్ లైంగికంగా వేధింపులకు గురి చేశారంటూ ఆరోపణలు చేయడంతో భారత్‌లో మీటూ ఉద్యమం ఊపందుకుంది. దీంతో ఎందరో నటీమణులు, తరువాయి 2లో..

# ఏవోబీలో ఎన్‌కౌంటర్

### కిడారి హత్య కేసులో 21వ ముద్దాయి మృతి

విశాఖపట్నం: ఏవోబీలో జరిగిన ఎన్‌కౌంటర్‌లో ఓ మహిళా మావోయిస్ట్ మృతి చెందింది. కూంబింగ్ చేస్తున్న పోలీసులకు మావోలు తారస పడ్డారు. ఈ క్రమంలో ఇరువురి మధ్య జరిగిన ఎదురుకాల్పుల్లో ఓ మహిళా మావోయిస్ట్ మృతి చెందింది. ఆమెను మీనాగా పోలీసులు గుర్తించారు. మీనా ఏవోబీ స్పెషల్ జోనల్ కార్యదర్శి గాజర్ల రవి అలియాస్ ఉదయ్ భార్యగా పోలీసులు గుర్తించారు. ఇటీవల అరకు ఎమ్మెల్యే కిడారి సర్వేశ్వరరావు, సివేరి సోమా హత్య కేసులో ఈమెను 21వ ముద్దాయిగా పోలీసులు ఎఫ్ఐఆర్‌లో కేసు నమోదు చేశారు. ఈ ఎన్‌కౌంటర్‌తో ఏవోబీ మరోసారి ఉలిక్కి పడింది. మావోయిస్టులు ప్రతికార దాడులకు దిగుతారేమోనని పోలీసులు జిల్లా సరిహద్దుల్లో భద్రతను పెంచారు. ఏపీ, ఒడిషా సరిహద్దులో విస్తృతంగా సోదాలు నిర్వహిస్తున్నారు. పోలీసులు కూంబింగ్‌తో గిరిజనులు ఆందోళన చెందుతున్నారు. మరో తరువాయి 2లో..



# హడలెత్తిస్తున్న చైన్ స్నాచర్లు..

### హడలెత్తించిన చైన్ స్నాచర్లు. .. పుస్తెలుతాడు, నల్ల పూసలు ఎత్తుకెళ్లిన దుండగులు ..
### ఏక కాలంలో పలుచోట్ల రెచ్చిపోయిన చైన్‌స్నాచర్లు
### పరిస్థితిని సమీక్షించిన ఎడిసిపి సురేష్ బాబు , క్రైమ్ ఎసిపి దామోదర్



విశాఖ క్రైం : నగరములో చైన్‌స్నాచర్ల ఆగడాలు పెరుగుతున్నాయి. ఒంటరిగా వెళుతున్న మహిళలే లక్ష్యంగా దాడులు చేసి వారి వద్ద గల బంగారు ఆభరణాలు చోరీ చేస్తున్నారు. పథకం ప్రకారం ద్విచక్రవాహనాలపై వచ్చి.. దొంగతనాలు చేస్తున్నారు. శుక్రవారం నగరములో 5 చోట్ల పట్టపగలే ఇలాంటి సంఘటనలు జరిగాయి. పట్టపగలే మహిళమెడలో బంగారు పుస్తెల తాడును గుర్తు తెలియని వ్యక్తులు దొంగిలించిన ఘటన కలకలం రేపింది.

స్థానిక జీవీఎంసీ 67 వార్డ్ సుసర్ల కాలనీకి విశ్రాంత ఉద్యోగి, భార్య అన్నం పద్మావతి అలియాస్ మంగ నివసిస్తున్నారు. ఆమె శుక్రవారం ఉదయం 8.30 గంటలకు ఇంటి వద్ద నుండి సమీపములో ఉన్న శివాలయమునకు బయల్దేరింది .ఈ మేరకు గుర్తుతెలియని ఇద్దరు వ్యక్తులు ద్విచక్రవాహనంపై వచ్చారు. ఒకరు వాహనం దిగి వెనుక నుంచి వచ్చి మెడలోని 8 తులాల బంగారు పుస్తెల తాడును లాక్కొని పరారయ్యారు. తరువాయి 2లో..









# విశాఖ దక్షిణ నియోజకవర్గం సమస్యల పరిష్కారానికి చర్యలు

## - కమిషనర్ హరినారాయణన్



విశాఖపట్నం : విశాఖపట్నం దక్షిణ నియోజకవర్గం సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోంటున్నట్లు జివియంసి కమిషనర్ హరినారాయణన్ పేర్కొన్నారు. కాన్ఫరెన్స్ హాలులో దక్షిణ నియోజకవర్గం శాసనసభ్యులు వాసుపల్లి గణేష్ కుమార్‌తో శుక్రవారంఆయన సమావేశమైనారు. ఈ సందర్భంగా దక్షిణ నియోజకవర్గం శాసనసభ్యులు వాసుపల్లి గణేష్‌కుమార్ మాట్లాడుతూ ఇందిరా ప్రియదర్శిని స్టేడియం, 60 అడుగుల రహదారి విస్తరణ, యస్.ఎల్ కెనాల్ తదితర అంశాలు పై సత్వర చర్యలు తీసుకోవాలని కోరారు. అదేవిధంగా తన నియోజకవర్గంలోని కమ్యూనిటీ హాలులునిర్మాణం, డ్రెయిన్ల మరమ్మత్తులు పూర్తి చేయాలని పేర్కొన్నారు. జివియంసి కమిషనర్ హరినారాయణన్ మాట్లాడుతూ చెత్త బదిలీ కేంద్రం ఆధునికీకరణ, సత్యనారాయణస్వామి దేవాలయం రోడ్, రామక్రిష్ణ రైతుబజార్ పనులు దాదాపు పూర్తి కావచ్చాయని వెల్లడించారు. ఇందిరా ప్రియదర్శిని స్టేడియం పనులను రూ.12 కోట్లతో జనవరి నాటికి పూర్తి స్థాయి డిపిఆర్ రూపొందించి చేపట్టనున్నట్లు పేర్కొన్నారు. యస్.ఎల్.కెనాల్ 60 అడుగుల రహదారి విస్తరణ పనులను వివాదాలు లేకుండా చూసి పనులు చేపట్టనున్నట్లు వివరించారు.

అదేవిధంగా డ్రెయిన్లు, కమ్యూనిటీ హాలులును వేగవంతం చేయాలని, ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. శాసనసభ్యులు వాసుపల్లి గణేష్‌కుమార్, పి.డి యుసిడి డి.శ్రీనివాసన్, సి.యం.ఓ.హెచ్ డా.హేమంత్, యస్.ఇలు వేణుగోపాల్, పల్లంరాజు, సిపి సురేష్, జోనల్ కమిషనర్లు పి.నల్లనయ్య, చిట్టిబాబు, రమణమూర్తి, అందరు ఇ.ఇలు, ఏసిపిలు, ఏ.యం.ఓ.హెచ్‌లు తదితరులు సమావేశంలో పాల్గొన్నారు.

# శబరిమల ఆలయ సాంప్రదాయాలను కాపాడాలి

## - ప్రధాన అర్చకులు : మోహన్‌స్వామి



విశాఖపట్నం : శబరిమల అయ్యప్పస్వామి ఆలయంలోకి మహిళలకు ప్రవేశాన్ని కల్పిస్తూ సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పునకు స్పందిస్తూ అఖిల భారత అయ్యప్ప సేవా సంఘం విశాఖ నగర శాఖ మరియు ది విశాఖ శ్రీధర్మశాస్తా అన్నదాన ఛారిటబుల్ ట్రస్ట్ సంయుక్త ఆధ్వర్యంలో "సేవ్ శబరిమల" అనే అంశంపై భారీ భారీ ర్యాలీని నిర్వహించినాము. ఈ ర్యాలీ అశీల్‌మెట్ట సంపత్ వినాయగర్ దేవాలయంనుంచి ప్రారంభమై వి.ఐ.పి. రోడ్డు మీదుగా సీతమ్మధార షిరిడిసాయి స్పిరిచ్యువల్ సెంటర్ వద్దకు చేరుకొంది. సేవ్ శబరిమల ర్యాలీని సంపత్ వినాయగర్ దేవాలయం ప్రధాన అర్చకులు పి.మోహన్‌స్వామి కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. అనంతరం ఆయన ర్యాలీలో పాల్గొన్నవారిని ఉద్దేశించి ప్రసంగిస్తూ శబరిమల ఆలయంలోకి కొన్ని సంవత్సరాలుగా మగవారికి మాత్రమే మండల దీక్షతో ప్రవేశం కల్పించడం జరుగుతుందన్నారు. అయ్యప్పస్వామి ఆలయానికి సంబంధించి కొన్ని కట్టుబాట్లను, ఆచార వ్యవహారాలను సాంప్రదాయాలను కాపాడవలసిన అవసరం ప్రతీ ఒక్కరికి ఉందని తెలిపారు. ఈమధ్యకాలంలో సుప్రీం కోర్టు శబరిమల అయ్యప్పస్వామి ఆలయంలోకి మహిళలకు ప్రవేశం కల్పించవచ్చని తీర్పును ఇవ్వటం సనాతన సాంప్రదాయాలకు విరుద్ధమే కాక విచారకరమని పేర్కొన్నారు. ప్రజాభిప్రాయము మేరకు ఆ తీర్పును పున:పరిశీలన చేయాలని కోరారు. శబరిమల ఆలయానికి వెళ్లే ప్రతి భక్తుడు ఆలయ సాంప్రదాయ విలువలను కాపాడాలన్నారు. అఖిల భారత అయ్యప్పసేవా సంఘం విశాఖ జిల్లా శాఖ, విశాఖ శ్రీధర్మ శాస్త్ర అన్నదాన చారిటబుల్ ట్రస్ట్, వాటి అనుబంధ శాఖలు మరియు విశాఖ నగరానికి చెందిన వివిధ అయ్యప్ప పీఠాల గురుస్వాములు వారి ప్రతినిధులు అయ్యప్పసేవాసమితి సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

ఈ కార్యక్రమంలో సంస్థ అధ్యక్షులు ఎ.వేణుగోపాలరెడ్డి, ఉపాధ్యక్షులు డి.వి.ఎన్. మూర్తి, కార్యదర్శి జి.వి.వసంతరావు, ప్రముఖ ఆధ్యాత్మికవేత్త ఎం.వి.రాజశేఖర్, ఎం.మోహన్ రావు, నగర శాఖ సభ్యులు, నగర శాఖకు చెందిన ఉప శాఖల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# సమస్యల పరిష్కారం కోసమే గ్రామదర్శి



నాతవరం : సమస్యల పరిష్కారం కోసమే గ్రామదర్శి కార్యక్రమం చేపడుతున్నామని నాతవరం ఎంపిపి శింగంపల్లి సన్యాసిదేముడు అన్నారు. శుక్రవారం ఆర్‌పి.అగ్రహారం గ్రామంలో గ్రామదర్శిని కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో పర్యటించి గ్రామస్థుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో ఎంపిపి మాట్లాడుతూ అర్హులైన వారందరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించేందుకు కృషి చేస్తున్నామన్నారు. దీనికి అధికారులు సహకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ కరక సత్యనారాయణ, ఎంపిడిఒ యాదగిరీశ్వరరావు, వివిధ శాఖల అధికారులు, గ్రామస్థాయి నాయకులు పాల్గొన్నారు.

# శివాలయంలో అమ్మవారికి పూజలు

భీమునిపట్నం : దేవీ నవరాత్రులు సందర్భంగా స్థానిక శివాలయంలో అమ్మవారికి ప్రత్యేక పూజ ఆలయ పూజారి సుబ్రహ్మణ్యం ఆద్వర్యం లో ఉదయం నుంచి పూజలు ప్రారంభించారు. శుక్రవారం అమ్మవారి రోజు వలన భక్తులు ఉదయం నుంచి ఆలయంలో అమ్మవారికి కుంకుమ పూజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# స్వచ్ఛత పరిశుభ్రతపై అవగాహన కలిగియుండాలి

## జాయింట్ కలెక్టర్-2 సీతారామారావు



మెంటాడ : గ్రామీణ ప్రాంతాల ప్రజలు ప్రతి ఒక్కరూ స్వచ్ఛత, పరిశుభ్రతపై అవగాహన కలిగియుండాలని జాయింట్ కలెక్టర్ సీతారామారావు అన్నారు. మండలంలోని చింతలవలస గ్రామంలో గ్రామదర్శిని కార్యక్రమంలలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలసమస్యలు తెలుసుకొని వాటిని పరిష్కారం కోసం ఈ కార్యక్రమాలు ప్రభుత్వం ప్రవేశపెట్టిందన్నారు. వ్యక్తిగత పరిశుభ్రత, మంచినీరు వలన దాదాపుగా 50 శాతం వరకు రోగాలు రాకుండా కాపాడుకోవచ్చునని, ఆదాయం వృధా కాకుండా ఉంటుందన్నారు. ప్రభుత్వం మరుగుదొడ్లును నిర్మించింది. వాటిని వాడాలని, వాటి యొక్క సార్ధకత తెలుసుకోవాలన్నారు. ఆరుభయట మలవిసర్జన చేయడం మూలంగా ప్రజలు అనారోగ్యం పాలవుతూ ఆసుపత్రిలను చేరి ఆర్ధికంగా చితికిపోతున్నారు. ఈ విషయంలో గ్రామస్థులు ముందుకు వచ్చి మరుగుదొడ్లను వాడాలని సూచించారు. ప్రతికుటుంబం వార్షికాదాయం 10వేలు వచ్చేటట్లు, వారికి పనులు కల్పించేటట్లు చూడాలని ఆవిధంగా పనులు కల్పించాలని ఫీల్డ్ అసిస్టెంట్‌కు సూచించారు. ఆదాయం పొంది జీవన ప్రమాణం పెంచుకోవాలన్నారు. గ్రామాల్లో పశుక్షేత్రాలు, మినీగోకులాలు ఏర్పాటు చేసుకోవాలన్నారు. రెండు పశువులున్న రైతులకు ప్రభుత్వం 2లక్షలు రూపాయలు అందిస్తుంది. దీనిని వినియోగిం చుకోవాలని తెలిపారు. చంద్రన్న పెళ్లికానుక, యువనేస్తం వంటి పథకాల్లో గుడులవద్ద బోర్లుకావాలని కోరగా మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు.గ్రామంలో లెంక శ్రీలక్ష్మికి పుట్టిన బిడ్డ ఆరోగ్యంగా ఉందని గుర్తించి గ్రీన్‌కార్డు అందజేశారు. ప్రభుత్వ పథకాలు ప్రతి ఒక్కరికి అందేటట్లు కృషి చేయాలని అధికారులకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డిఆర్‌డిఎ పిడి కె.సుబ్బారావు, స్పెషలాఫీసర్ నాగమణి, ఎమ్మార్వో రొంగలి ఎర్రినాయుడు, ఎంపిడిఓ గంటా వెంకటరావు, ఎపిఎం స్వామి, ఐసిడిఎస్ సూపర్‌వైజర్ హైమావతి, కార్యదర్శి అజయ్, సిహెచ్ఓ లక్ష్మణరావు, పలువురు గ్రామస్తులు, పలువురు అధికారులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయ కౌన్సిల్ నియోజకవర్గానికి అర్హతగా

# ఓటరు నమోదుకు చివరి తేదీ నవంబర్ 6

విజయనగరం : శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం జిల్లాల ఉపాధ్యాయ కౌన్సిల్ నియోజకవర్గానికి 2018 నవంబర్ ఒకటి అర్హత తేదీగా కొత్త ఓటర్ల జాబితా తయారు చేస్తున్నామని, అందుకు అందరూ సహకరించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ హరి జవహర్‌లాల్ వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులను, టీచింగ్ అసోసియేషన్ల సభ్యులనుకోరారు. శుక్రవారం కలెక్టరేట్ ఆడిటోరియంలో ఆయా వర్గాలతో నిర్వహించిన సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ 2019 మార్చి 19తో ప్రస్తుత ఉపాధ్యాయ ఎమ్మెల్సీ గడువు పూర్తి కానున్నందున 1.11.2018 అర్హత తేదీగా ఓటర్లజాబితా తయారీకి ఎన్నికల సంఘం ఆదేశించిందని తెలిపారు. ఈ తేదీ నాటికి అర్హతగల ఉపాధ్యాయులందరూ ఇప్పటి నుండి నవంబర్ 6వ తేదీలోగా ఫారం 19 ద్వారా ఓటరు నమోదుకు దరఖాస్తు చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. డిసెంబర్20 నాటికి జాబితా రూపొందించి 2019 జనవరి 1వ తేదీన ముసాయిదా జాబితా ప్రకటన జరుగుతుందని తెలిపారు. జనవరి 1 నుండి జనవరి 31వ తేదీ వరకు క్లెయిములు అభ్యంతరాలు చేసుకోవచ్చని, ఫిబ్రవరి 5వ తేదీలోగా వాటిని పరిష్కరించి 20వ తేదీన తుది జాబితా ప్రకటిస్తామని వివరించారు. ఓటరుగా నమోదు చేసుకోదలచిన ఉపాధ్యాయులు గత ఆరు సంవత్సరాలలో మూడు సంవత్సరాలు ఆ ప్రాంతంలో పనిచేసి ఉండాలని, పిఎఫ్‌ఖాతాతో సంబంధం లేదని స్పష్టం చేశారు. జిల్లాలోని అందరూ ఎంపిడిఓలు, ఎంఇఓలు, మున్సపల్ కమిషనర్లను డిజిగ్నేటెడ్ అధికారులుగా నియమించామని ఫారం19 దరఖాస్తులస్వీకరణ, పరిశీలన డిజిగ్నేటెడ్ అధికారులు చేపడతారని తెలిపారు. అదేవిధంగా అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలో గల బిఎల్‌ఓలునివాస స్థితిని పరిశీలిస్తారని తెలిపారు.సిఇఓ వెబ్‌సైట్ ద్వారా ఆన్‌లైన్‌లోకూడా దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. రాజకీయ పార్టీల ప్రతినిధులు, బూత్ లెవెల్ ఏజెంట్లు, నివాసస్తుల సంక్షేమ సంఘం ప్రతినిధులు ఏకమొత్తంగా చేసిన దరఖాస్తులు తిరస్కరించబడతాయి అని కలెక్టర్ స్పష్టం చేశారు. అయితే కార్యాలయ ప్రధాన అధికారి, వారి కార్యాలయ పరిధిలో గల అర్హులైన ఓటర్ల వివరాలు ధ్రువీకరించి ఏకమొత్తంగా దరఖాస్తు చేయవచ్చని వివరించారు. ఈనేపథ్యంలో తప్పుడు వివరాలు సమర్పించిన వారిపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. ఈ సమావేశంలో సంయుక్త కలెక్టర్ కె.వెంకటరమణా రెడ్డి, డిఆర్ఓ జె.వెంకట్రావు, ఎలక్షన్ విభాగం పర్యవేక్షకులు పాత్రో, ఐఎన్‌సి ప్రతినిధి భానుమూర్తి, లోక్‌సత్తా ప్రతినిధి రాజారావు, వివిధ ఉపాధ్యాయ సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

మొదటి పేజీ తరువాయి

# హడలెత్తిస్తున్న చైన్ స్నాచర్లు..



ఈ ఘటనలో పుస్తెల తాడు తెగిపోవడంతో అందులోని పుస్తెలు, పూసలు కిందపడిపోయాయి. వెంటనే ఆమే గట్టిగా అరవడంతో భర్త, బయటకి వచ్చారు. వారిని వెంబడించే సరికి దుండగులు ద్వీచక్ర వాహనంపై వేగంగా పారిపోయారని భర్త తెలిపారు. బాధితురాలి ఫిర్యాదు మేరకు సీఐ ఎన్ .సాయి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

**10 నిమిషాల వ్యవధిలో కాలనీలో ఇద్దరిపై దాడి**

10 నిమిషాల వ్యవధిలో ఇద్దరు మహిళలపై ఏకధాటి దాడి దుండగులు దాడిచేసి 13 తులాల బంగారు ఆభరణ ములను లాక్కెళ్లిపోయారు. అదే కె లలిత కుమారి బాజీ జంక్షన్ ప్రాంతమునకు చెందిన చెందిన శుక్రవారం రోడ్డుపై నడుచుకుంటూ వెళుతున్నారు. వెనుక నుంచి వచ్చిన ఇద్దరు దొంగలు పథకం ప్రకారం.. 5 1/2 తులాల బంగారు గొలుసును లాక్కొని పారిపోయారు. ఆమె గట్టిగా ప్రతిఘటించడంతో నెట్టేసి పారిపోయారు. ఇంటి బయట ఉన్న సీసీ కెమెరాలో రికార్డు అయ్యాయి. పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని కేసు నమోదు చేశారు. ఇది మరో ఘటనలో 15 నిమిషాల వ్యవధిలో ప్రహ్లాదాపురం లో ఓ మహిళపై దాడిచేసి 3 తులాల బంగారు తాడును దొంగిలించుకుపోయారు. ఆమె విలపిస్తు సమీప పోలీసులకు ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేశారు. ఇంతవరకు సుమారుగా ఈ ఏడాదిలో 30 కి పైగా గొలుసు దొంగతనాలు జరిగాయి.

**నగర్ పోలీస్ యంత్రాంగంపై ఎ డీ సిపి ఆగ్రహం**

నగర క్రైమ్ ఏ డీసీపీ క్రైమ్ ఏ డీ సీ పి వీ సురేష్ బాబు అధికారులపై మండిపడ్డారని విశ్వసనీయ సమాచారం. తరచూ గొలుసు దొంగతనాలు జరుగు తున్నా వాటిని అదుపు చేయకపోవడంపై తీవ్రస్థాయిలో ఆగ్రహం వ్యక్తంచేశారు. నగరములో అత్యధికంగా ఎన్ .ఏ డి జంక్షన్ ,గోపాలపట్నం, ప్రహ్లాదాపురం జరుగుతున్నాయని నిందితులను పట్టుకోవాలని అదేశాలు జారీచేశారు.

**తూతూ మంత్రంగా నేర నియంత్రణ విభాగం ..**

నగర పరిధిలో కాకుండా ఎయిర్పోర్టు క్రైం విభాగం కంచరపాలెం క్రైం విభాగం పోలీస్ సిబ్బంది తూతూమంత్రంగా రోజువారి విధులు నిర్వహిస్తున్నారు అని చెప్పడానికి ఈ రోజు జరిగిన ఈ సంఘటన నిదర్శనమని స్థానికులు బెంబేలెత్తి పోతున్నారు. ఇది వరకు ఈ ప్రాంతంలో చైన్స్నాచింగ్లు జరిగిన ఇప్పటివరకు నేరస్థులను పట్టుకోలేదని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు .రోజువారి పోలీసింగ్ విధులు తూతూమంత్రంగా నిర్వహించి ప్రజలకు న్యాయం చేయలేకపోతున్నారని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు ఇదివరకు ఏకకాలంలోనే నగరములో పలు ప్రాంతాల్లో పలు స్నాచింగ్ లైనా ఇప్పటివరకు ఆ నేరస్తులను పట్టుకోలేకపోవడం పోలీస్ వ్యవస్థకే తలమానికమని స్థానికులు పేర్కొన్నారు .నగరంలో ఓ వైపు చెడ్డీ గ్యాంగ్ తిరుగుతూ సంచలనం చేయడం మరోవైపు చైన్ స్నాచింగ్లతో ప్రజలు బయట తిరగలేక బెంబేలెత్తిపోతున్నారు. ఇప్పటికైనా సంబంధిత సిబ్బంది స్పందించి ప్రజలకు పోలీసు శాఖ అందరికి న్యాయం చేకూర్చే విధంగా చర్యలు తీసుకుంటారని స్థానికులు ఆవేదన వక్తం చేస్తూనారు.

**పరిస్థితిని సమీక్షించిన క్రైం ఎడిసిపి, క్రైం ఏసిపి ..**

నగరంలో శుక్రవారం ఉదయం గంటల మధ్య ఏకకాలంలో ప్రహ్లాదపురం, గోపాలపట్నం ,బాజీ జంక్షన్ ,సుసర్ల కాలనీ నరసింహానగర్ తదితర ప్రాంతాల్లో ఉదయం 9.25 నుండి 9.43 నిమిషాల మధ్య చైన్ స్నాచింగ్లు జరగడంతో విశాఖ నగర క్రైం ఎడిసిపి క్రైమ్ ఏ డీ సీ పి వీ సురేష్ బాబు ఏసీపీ ఏ ఆర్ దామోదర్ పరిస్థితిని సమీక్షించి సంఘటనా స్థలానికి చేరుకున్నారు ఈ మేరకు బాధితులతో పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు .సంఘటన జరుగు ఆయా ప్రాంతాల్లో సిసి కెమెరా ఫుటేజీ నిమిత్తము పరిస్థితిని చూసి త్వరలో నేరస్తులను పట్టుకుంటామని ఆయన ఈ సందర్భంగా పేర్కొన్నారు సంఘటన స్థలానికి గోపాలపట్నం పోలీస్ స్టేషన్ సిఐ పైడయ్య ,కంచరపాలెం క్రైమ్ ఎస్ ఐ కుమార్ మరియు సిబ్బంది ఉన్నారు .

# ఏవోబీలో ఎన్‌కౌంటర్

వైపు నలుగురు మావోయిస్ట్ దళ సభ్యులు పోలీసులకు లొంగిపోయినట్లు రూరల్ ఎస్పీ రాహుల్ దేవ్‌శర్మ తెలిపారు. లొంగిపోయిన వారిలో జయంతి అలియాస్ అంజనా రాధిక గొల్లూరి, సుమల అలియాస్ గీతలను మిలిషియా సభ్యులుగా, రాజశేఖర్ కర్మ అనే వ్యక్తిని మావోయిస్టు సభ్యుడుగా పోలీసులు గుర్తించారు.

# ప్రతీ ఒక్కరూ మహిళలను గౌరవించాలి

పాత్రికేయులు తాము ఎదుర్కొన్న లైంగిక వేధింపుల గురించి సామాజిక మాధ్యమాల ద్వారా బయటపెడుతున్నారు. సినీ, క్రీడా, రాజకీయ రంగాలతో పాటు పలు రంగాల్లో మహిళలు ఎదుర్కొన్న వేధింపుల గురించి ఒక్కొక్కటిగా బయటకి వస్తున్నాయి. కేంద్రమంత్రి ఎంజే అక్బర్ కూడా తమ పట్ల అనుచితంగా ప్రవర్తించాడంటూ పలువురు పాత్రికేయులు ఆరోపిస్తున్నారు. కేంద్రమంత్రిపై తగిన చర్యలు తీసుకోవాల్సిందిగా కాంగ్రెస్ నేతలు డిమాండ్ చేస్తున్నారు. ఆయన తనపై వస్తున్న ఆరోపణలకు సంతృప్తికర సమాధానం చెప్పాలని లేదంటే మంత్రి పదవికి రాజీనామా చేయాలని కాంగ్రెస్ నేత జైపాల్‌రెడ్డి డిమాండ్ చేశారు.

# అక్కచెల్లెళ్ళకు దసరా కానుకగా"పసుపు కుంకుమ"

## మంత్రి అయ్యన్నపాత్రుడు



నర్సీపట్నం: రాష్ట్రంలోనిడ్వాక్రా సంఘాలకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చివరి విడత రుణమాఫీ పసుపు కుంకుమ ను దసరా కానుకగా అందిస్తున్నట్లు రోడ్లు భవనాల శాఖ మంత్రి చింతకాయల అయ్యన్నపాత్రుడు తెలిపారు. రాష్ట్రంలోని 8 లక్షల 54వేల 524 సంఘాల మహిళలకు తుది విడత రుణమాఫీ రూ 2000 చొప్పున మొత్తం రూ. 86 లక్షలు మంజూరు చేశారన్నారు. ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు ఇదివరలో రూ. 68 83 కోట్లు వారి బ్యాంకు ఖాతాలకు జమ చేశారని ఇప్పుడు మిగిలిన రూ 1720 కోట్లను జమ చేయడం జరిగిందని వెల్లడించారు. సాంకేతికతను ఉపయోగించుకుంటూ దళారీలు లేకుండా ఆన్‌లైన్‌లో పారదర్శకంగా రుణ మాఫీ చేయడం జరిగిందన్నారు. విశాఖపట్నం జిల్లాలో 68,303 సంఘాలకు చెందిన చెందిన 7, 27,000 మంది సభ్యులకు 145 కోట్ల 42 లక్షలు, నర్సీపట్నం నియోజకవర్గంలో 56 వేల 659 మందికి రూ 11కోట్ల 49 లక్షలు చెల్లించినట్లు వివరించారు. అయితే నియోజకవర్గం లో 810 మంది కి వారి ఆధార నెంబర్ తప్పు గా బ్యాంకుకి ఇవ్వడం మూలంగా జమ కానందున అధికారులకు తెలిపి సరి చేయడం జరిగిందన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మహిళా సాధికారతకు కట్టుబడి ఎంతో క అషి చేస్తున్నారన్నారు. ప్రతి మహిళ నెలకు పదివేల రూపాయలు సంపాదించాలనే లక్ష్యంతో జిల్లాకు 15వేల గేదెలు మంజూరు చేశారని, రాష్ట్రంలోని 13 జిల్లాలకు రెండు లక్షల పాడిగేదెను అందజేస్తున్నట్లు తెలిపారు. రాష్ట్రంలో ఆశా కార్యకర్తలకు రూ. 5000 అంగన్వాడీ కార్యకర్తలకు రూ.10500 హెల్పర్లకు రూ.6000 గా జీతాలు పెంచారని, హెూంగార్డులకు రూ.18000 జీతం మంజూరు చేసినట్లు వెల్లడించారు. చంద్రన్న బీమా సొమ్మును ప్రభుత్వమే చెల్లించింద తెలిపారు. మహిళలు తాము తీసుకున్న రుణాన్ని చెల్లించినట్లైతే వారు కట్టిన వడ్డీని జమ చేయడం జరుగుతుందన్నారు.

## ఎస్డీఐ ద్వారా బంక్ ఆపరేటర్లకు ఎల్పీజీ మెకానిక్‌లకు ధృవపత్రాలు



ఆరిలోవః దేశంలోనే మొట్టమొదటిసారిగా హైడ్రోకార్బన్ రంగంలో ప్రవేశపెట్టబడిన పెట్రోలు బంకు ఆపరేటర్లు, ఎల్పీజీ మెకానిక్‌ల శిక్షణా కార్యక్రమం ప్రధమ బ్యాచ్ విద్యార్థులు ఆరిలోవలోని స్కిల్ డెవలప్ మెంట్ ఇన్‌స్టిట్యూట్‌లో ముగిసిన సందర్భంగా, జాతీయ నైపుణ్యాభివృద్ధి సంస్థ ద్వారా పొందిన ధృవపత్రాలను, హిందుస్తాన్ పెట్రోలియం కార్పొరేషన్ జనరల్ మేనేజర్ అనురాగ్ శ్రీవాస్తవ మరియు ప్రధాన క్షేత్రీయ అధికారి పమ్మి రవిశంకర్ చేతుల మీదుగా అందుకున్నారు. ఈ సందర్భంగా, తమ అభినందనలు తెలియజేస్తూ, భవిష్యత్తులో ఇంధన రంగంలో పనిచేస్తున్న ప్రతి ఒక్కరు తగిన వృత్తి నైపుణ్యం కలిగివుండేలా ప్రభుత్వం ప్రణాళికలు సిద్ధం చేస్తోందని సంస్థ కార్యదర్శి నగేష్ తెలిపారు. దేశంలోనే ఈ కోర్సులను మొట్టమొదటిసారిగా ప్రవేశ పెట్టిన ఘనత విశాఖపట్నంలోని స్కిల్ డెవలప్ మెంట్ ఇన్స్టిట్యూట్ దక్కించుకుందని ఆయన కొనియాడారు. శిక్షణానంతరం వివిధ బంకులలో ఉపాధి పొందిన వారు, కార్యస్థలంలో తాము పొందుతున్న సౌకర్యాలను వివరించి, అమిత సంతృప్తిని వెలిబుచ్చారు. పదవతరగతి పాసైన 18 ఏళ్ళు నిండిన ఏ జిల్లాకు చెందిన స్త్రీ, పురుష అభ్యర్థులు తమ పేర్లు నమోదుచేసుకోవచ్చని ప్రిన్సిపాల్ సి.వి.నరసింహ దాసు తెలియజేశారు. మహేష్, పల్లి శ్రీనివాస్, సూర్యా రావు, లలిత, విజయలక్ష్మి, వెంకటేశ్వర్లు, ప్రసాద్, మాధవ స్వామి, ఆదిత్య తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేదలకు బీమా పథకంతో ఆర్థిక భరోసా

యలమంచిలి రూరల్ః నిరుపేదలకు ఆర్థిక భరోసా కల్పించడమే బీమా పథకం లభ్యమని వెలుగు ఏపిఎం శ్రీనివాసరావు అన్నారు. ఏటికొప్పాక గ్రామంలో ఇటీవల మృతి చెందిన నగిరెడ్డి అప్పారావు, బంగారు శిరీషల కుటుంబ సభ్యులకు చెక్కులను పంపిణీ చేశారు

## మొక్కల సంరక్షించండి

కొయ్యూరుః రోడ్డుకు ఇరువైపులా వేలాది రూపాయలు ఖర్చు చేసి మొక్కలు నాటడంతోనే సరిపోయిందని, వాటిని సంరక్షించడం లేదని సిపిఐ మండల కార్యదర్శి ఇరువాడ దేముడు అన్నారు. శుక్రవారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ నాటిన మొక్కలను రక్షించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు.

## మురుగు శుద్ధి కేంద్రాలను సక్రమంగా నిర్వహించండి

- చిన్న చిన్న మరమ్మతులుంటే బాగుచేసి నిర్వహించండి
- బ్లోయర్స్ పని చేసేటట్లు చూడండి
- లేబరెటరీ పనితీరు పరిశీలన
- జివిఎంసి కమిషనర్ హరినారాయణన్



విశాఖపట్నం: నగరంలోని అన్ని మురుగు శుద్ధి కేంద్రాలు సక్రమంగా నిర్వహించేలా చూడాలని జివియంసి కమిషనర్ హరినారాయణన్ ఆదేశించారు. మూడవజోన్ -26వ వార్డులోని తారకరామనగర్ యస్.టి.పి (మురుగుశుద్ధి కేంద్రం) ని శుక్రవారం ఆయన సందర్శించి పలు సూచనలు చేశారు. చిన్న చిన్న మరమ్మత్తులుంటే నిర్వహించి యస్.టి.పిలను సద్వినియోగపరచా లని అభిలషించారు. బ్లోయర్స్ అన్ని పనిచేసేలా చూడడం ద్వారా మురుగుశుద్ధికి దోహదపడాలని పేర్కొన్నారు. మురుగు శుద్ధి కేంద్రాల పరిసరాలను పరిశుభ్రంగా ఉండేటట్లు చర్యలు తీసుకోవాలని సూచించారు. మురుగుశుద్ధి కేంద్రం లేబరెటరీని సందర్శించి పనితీరును పరిశీలించారు. సిబ్బందికి కేటాయించిన విధులు సక్రమంగా నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఓ అండ్ ఎయం సక్రమంగా నిర్వర్తించకపోవడం పట్ల అసంతృప్తి వ్యక్తం చేశారు.

పర్యటనలో యస్.ఇ వినయ్‌కుమార్, పల్లంరాజు, ఇఇలు కేశవరెడ్డి, శ్రీనివాస్, డి.ఇ కుమార్ రాజు తదితరులు పాల్గొన్నారు.

## మౌనికకు సిఎం రిలీఫ్‌ఫండ్ అందజేత



నర్సీపట్నంః విద్యుత్ షాక్‌తో కుడి చేతిని కోల్పోయిన మౌనికకు సీఎం సహాయనిది రూ.2లక్షల చెక్కును అయ్యన్న యువసేన అధ్యక్షుడు చింతకాయల విజయ్‌బాబు శుక్రవారం అందజేశారు. నర్సీపట్నంలోని పెద్ద బొడ్డేపల్లి మరిడిమాంబ కాలనీ శివారు 12వ వార్డు గంగిరెడ్ల కాలనీలో నివాసం ఉంటున్న పిల్లి బెన్నయ్య మంగ దంపతులకు ముగ్గురు కుమార్తెలు ఉన్నారు. వారిలో పదేళ్ల వయసున్న రెండో కుమార్తె మౌనిక జూలై 8న పక్కింటి మేడపై తోటి పిల్లలతో ఆడుకోవడానికి వెళ్లింది. ఇంటిపై హైటెన్షన్ విద్యుత్ లైన్ ఉండడంతో, ఆడుకుంటూ మేడ పిట్ట గోడ దగ్గరగా వెళ్లిన మౌనిక హై ఓల్టేజ్ విద్యుత్ షాక్ కు గురై కుడి చేతిని కోల్పోయింది. దీనిపై అయ్యన్న యువసేన అధ్యక్షులు చింతకాయల విజయ్‌బాబు తన వంతుగా కొంత మొత్తం ధన సహాయం చేశారు.

ఈ సందర్భంగా విజయ్‌బాబు మాట్లాడుతూ విద్యుత్ శాఖ నుండి కూడా నష్టపరిహారం లభించే విధంగా మంత్రి అయ్యన్న పాత్రుడు, మున్సిపల్ వైస్ చైర్మన్ చింతకాయల సన్యాసిపాత్రుడు ద్వారా ప్రయత్నం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో 14 కౌన్సిలర్ రెడ్డి అప్పలనాయుడు, తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ కార్మికుల సమ్మెపై చంద్రబాబు మొండివైఖరి వీడాలి

### సిఐటియు అధ్యక్షుడు ఆర్.కె.ఎస్.వి.కుమార్



విశాఖపట్నంః మున్సిపల్ కార్మికుల గత తొమ్మిది రోజుల నుండి పట్టువిడవ కుండా సమ్మెను కొనసాగిస్తున్నా చంద్రబాబు నాయుడు ప్రభుత్వం మొండిగా వ్యవహరించడం తగదని, తక్షణమే తన వైఖరిని వీడి మున్సిపల్ కార్మికుల నాయకులతో చర్చలకు రావాలని సిఐటియు నగర అధ్యక్షులు ఆర్.కె.ఎస్.వి.కుమార్ కోరారు. శుక్రవారం ఉదయం 9.30 గంటల ప్రాంతంలో మద్దిలపాలెం సిపిఎం కార్యాలయం నుండి మద్దిలపాలెం జంక్షన్ వరకు వెనుక్కుతిరిగి ర్యాలీ నిర్వహించారు. చంద్రబాబునాయుడు ఈ రాష్ట్రాన్ని అభివృద్ధి వైపు కాకుండా వెనుక్కు తీసుకువెళ్తున్నారని అందుకే ఈ నిరసన వెనుక్కుతిరిగి చేపడుతున్నామని తెలిపారు. ప్రతిరోజు తెల్లవారి ఐదు గంటలకు పర్మినెంట్ కార్మికులు వాహనాలు తీయకుండా అడ్డుకుంటున్న కార్మికులపై పోలీసస్‌లు విరుచుకుపడటం తగదన్నారు. చంద్రబాబునాయుడు పోలీస్‌లను కాపలాపెట్టి ప్రైవేట్ కార్మికులతో పనిచేయించాలని చూస్తున్నా మున్సిపల్ కార్మికులు దాన్ని తిప్పికొడుతున్నారని అన్నారు. కార్మికులకు వెయ్యి రూపాయలతో పాటు ఏరియర్స్ ఇసస్తామని జివో 151ను విడుదల చేసి దాన్ని అమలు చేయడం లేదన్నారు. మున్సిపల్ కార్మికులను తొలగించేది, ప్రజలపై యూజర్ ఛార్జీలు వేసే జివో 279 ను మాత్రం అమలు చేస్తామని చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు. మున్సిపల్ కార్మికుల సమస్యలను పరిష్కరిస్తానని, చంద్రబాబుతో మాట్లాడుతానన్న టిడిపి ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణబాబు ప్రైవేట్‌కార్మికులకు వెన్నుదన్నుగా ఉండటం వెనుక ఆంతర్యం ఏమిటని ప్రశ్నించారు. తక్షణమే చంద్రబాబు ప్రభుత్వం కార్మికుల డిమాండ్లను పరిష్కరించకపోతే ఈ సమ్మె మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

సిఐటియు జోన్ అధ్యక్షులు వి.కృష్ణారావు మాట్లాడుతూ సమ్మెలో కార్మికులంతా మరింత పట్టుదలగా ఉన్నారని, అధికారులు పోలీస్‌లను పెట్టి అరెస్టులకు పాల్పడుతున్నా ఎక్కడా వెనుతిరక్కుండా ముందుకు వెళ్తున్న కార్మికులందరికీ అభినందనలు తెలియజేసారు. మున్సిపల్ కార్మికుల పోరాటానికి అన్ని కార్మికసంఘాలు, ఆటో, ముఠా, తోపుడుబండ్లు, బిల్డింగ్ కార్మికుల కూడా మద్దతు ఇస్తున్నారని తెలిపారు. ఆదివారం నాటికి సమ్మె డిమాండ్లపై ప్రభుత్వం స్పందించకపోతే సోమవారం నుండి వాటర్‌సప్లై, విద్యుత్, యుజిడి కార్మికులు సైతం సమ్మెలోకి దిగుతారని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జివిఎంసి నాయకులు ఎ.సింహాచలం, కె.కుమారి, జె.ఆర్.నాయుడు, లక్ష్మి, అప్పారావు, బేబి, చెల్లయ్యమ్మ, శ్రీదేవి, పోలరావు, శ్రీను తదితరులు నాయకత్వం వహించారు.

## సెంటర్ ఫర్ డిజాస్టర్ మేనేజ్‌మెంట్‌కు ప్రతిపాదన

### ఏయూ వీసీతో భేటీ అయిన విపత్తు నిర్వహణ అధికారులు



ఆంధ్రా విశ్వవిద్యాలయంః ఆంధ్రవిశ్వవిద్యాలయాన్ని నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ డిజాస్టర్ మేనేజ్‌మెంట్ సీనియర్ ఆచార్యులు చందన్ ఘోష్ సందర్శించారు. ప్రధాని కార్యాలయంలో విపత్తు నిర్వహణ కోర్ కమిటీ నోడల్ అధికారిగా చందన్ ఘోష్ సేవలు అందిస్తున్నారు. ముందుగా ఏయూలోని జపాన్ అధ్యయన కేంద్రాన్ని సందర్శించారు. అనంతరం వీసీ ఆచార్య జి.నాగేశ్వర రావుతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఏయూ నిర్వహిస్తున్న డిజాస్టర్ మేనేజ్ మెంట్ కోర్సు నిర్వహణ పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఇటువంటి శిక్షణ తరగతులు దేశవ్యాప్తంగా నిర్వహించాల్సిన అవసరం ఉందని వీసీ నాగేశ్వర రావుకు తెలిపారు.

ఆంధ్ర విశ్వవిద్యాలయంలో సెంటర్ ఫర్ డిజాస్టర్ మేనేజ్ మెంట్‌ను నెలకొల్పాలని ఆచార్య చందన్ ఘోష్ వర్సిటీ వీసీ ఆచార్య జి.నాగేశ్వర రావును కోరారు. తద్వారా దేశ వ్యాప్తంగా ఏయూ తమ సేవలను విస్తృతం చేయడం సాధ్యపడుతుందన్నారు.

వర్సిటీ వీసీ ఆచార్య జి.నాగేశ్వర రావు దీనికి సమ్మతించారు. వీరి ప్రతిపాదనను ఆహ్వానించారు. అనంతరం చందన్‌ఘోష్‌ను వీసీ ఆచార్య జి.నాగేశ్వర రావు సత్కరించారు. కార్యక్రమంలో ఏయూ డిఫెన్స్ విద్యా కార్యక్రమాల సమన్వయ కర్త ఉజ్వల్ కుమార్ ఘటక్ తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సీ కార్పొరేషన్ రుణాల ద్వారా దళితులు అభివృద్ధి చెందాలి

### ఎంపిపి సుకల రమణమ్మ



నర్సీపట్నంః ఎస్సీ కార్పొరేషన్ రుణాల ద్వారా దళితులు అభివృద్ధి చెందాలని ఎంపిపి సుకల రమణమ్మ అన్నారు. వేములపూడి గ్రామంలో గడమాల ఆశాజ్యోతి అనే మహిళలకు ఎస్సీ కార్పొరేషన్ డైరెక్ట్ రుణాల నుండి రూ.3లక్షలు మంజూరైందని, రూ.1.50లక్షల చెక్కును శుక్రవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎంపిప మాట్లాడుతూ ప్రభుత్వం దళితుల కోసం అనేక పథకాలను ప్రవేశపెడుతుందన్నారు. దీనిలో భాగంగా రుణాలు అందజేస్తున్నామన్నారు. వీటి ద్వారా దళితులు అభివృద్ధి చెందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ కార్పొరేషన్ ఏడి, జెడ్పీటీసీ చదలవాడ సువర్ణలత, ఎంపిడిఒ జయమాధవి, హౌసింగ్ ఎఇ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు విభిన్న రంగాలలో రాణించాలి

### వరల్డ్ స్పేస్ వీక్‌లో ఏయూ విద్యార్థినికి ప్రధమ బహుమతి

### అభినందించిన ప్రిన్సిపాల్ ఆచార్య పి.ఎస్ అవధాని



ఆంధ్రా విశ్వవిద్యాలయంః ఏయూ విద్యార్థులు విభిన్న రంగాలలో రాణిస్తూ బహుముఖ ప్రజ్ఞాశీలురుగా నిలవాలని ఏయూ ఇంజనీరింగ్ ఖళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య పి.ఎస్ అవధాని అన్నారు. ఆంధ్ర విశ్వవిద్యాలయం ఇంజనీరింగ్ కళాశాల ఇసిఇ విభాగం విద్యార్థిని డి.అఖిల రెడ్డికి వరల్డ్ స్పేస్ వీక్ వారోత్సవాల్లో భాగంగా నిర్వహించిన వ్యాసరచన పోటీలలో ప్రధమ బహుమతి లభించింది. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య పి.ఎస్ అవధాని విద్యార్థిని నిఅభినందించారు. శుక్రవారం ఉదయం తన కార్యాలయంలో అఖిల రెడ్డిని అభినందించి జ్ఞాపికను అందజేశారు. వర్సిటీకి పేరుతెచ్చే విధంగా విద్యార్థులు నిలుస్తున్నారన్నారు. ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులు కళలు, మేధో పోటీలలో తమ ప్రతిభ చాటుతూ ముందుంటున్నారన్నారు. ఇస్రో నిర్వహించిన ప్రతిష్టాత్మక పోటీలలో ఏయూ విద్యార్థిని వ్యాస రచనలో ప్రధమంగా నిలవడం గర్వకారణమన్నారు.

ఇటువంటి పోటీలలో పాల్గొనడం వలన విస్తృత శాస్త్ర సంబంధ పరిజ్ఞానం కలుగుతుందని, అదే విధంగా విద్యార్థుల్లో అంతర్గత నైపుణ్యాలు మెరుగవుతాయన్నారు. భవిష్యత్తులో మరిన్ని బహుమతులు సాధించాలని ఆకాంక్షించారు.


**భారత ప్రభుత్వము**

**ఆయుష్ మంత్రిత్వ శాఖ**

**హెచ్చరిక**

ఆయుర్వేద, సిద్ధ, యునాని మరియు హోమియోపతి మందులకు సంబంధించి కొందరు తయారీదారుల ద్వారా ప్రభుత్వ విభాగములు లేదా సంస్థల పేరును ఉపయోగించి ఇచ్చు ప్రకటనలు మరియు ప్రభుత్వ విభాగములు లేదా సంస్థల పేర్లను ఉపయోగించి అవాస్తవ కాల్స్ చేస్తూ తమ ఉత్పత్తుల అమ్మకమును ప్రోత్సహించుకుంటూ వినియోగదారులను తప్పుదారి పట్టిస్తున్న అట్టి వారి విషయంలో జాగ్రత్త పడగలరు.

ఇందూమూలముగా సాధారణ ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా అటువంటి అవాస్తవ కాల్స్ మరియు ప్రకటనలను నమ్మి అలాంటి మందులతో స్వీయ వైద్యం చేసుకుని వాటికి బలికావద్దు.

నెం.జెడ్25019/02/2017-డిసిసి(ఆయుష్) తేదీః 12 నవంబరు, 2018

davp 17201/11/0021/1819


## పది ఆశ్రమాలకు నిత్యం అన్నసమారాధన



భీమునిపట్నం : తగరపువలస ఈ సేవా యూత్ శ్రీ శ్రీ శ్రీ దుర్గా దేవి నవరాత్రుల మహోత్సవములు సందర్భంగ తొమ్మిది రోజులు పది ఆశ్రమా లకు నిత్యం అన్నసమా రాధన వుయ్ కేర్ యు స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వ ర్యంలో ది పాల్ భవన్ వికలాంగులకు, సద్గురు సాయిబాబా ఆశ్ర మం, గొట్లాం శాంతినివాస్ లోలెపర్సి ఎయిడ్స్ అనాధాశ్రమం ఏబి సిడి వృద్ధాశ్రయం, పిల్లలకు భోజ నం ఏర్పాటు చేశారు. ఈ కార్య క్రమంలో వెంపాడ శ్రీనివాసరెడ్డి, ఏలూరి రాంబాబు, సాయం, వెంకటేష్, దినేష్ పాల్గొన్నారు.

## సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకోవాలి

ఆంధ్రా విశ్వవిద్యాలయంః సాంకేతిక పరిజ్ఞానాన్ని ప్రతీ విద్యార్థి అందిపుచ్చుకోవాలని ఏయూ రిజిస్ట్రార్ ఆచార్య కె.నిరంజన్ అన్నారు. ఆంధ్రవిశ్వవిద్యాలయం మహిళా ఇంజనీరింగ్ కళాశాల ఇసిఇ విభాగం నినిర్వహించిన సదస్సు ముగింపు కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అధునాతన సాంకేతికతపై అవగాహన కల్పించే దిశగా సదస్సులు నిలుస్తాయన్నారు.

ప్రిన్సిపాల్ ఆచార్య ఎం.ప్రమీల దేవి మాట్లాడుతూ ప్రతీ విద్యార్థి జీవితాన్ని ఉన్నతంగా తీర్చిదిద్దేది కళాశాల జీవితమని, తాము చదువుకున్న కళాశాలను మరువరాదన్నారు. విద్యార్థులు ఎంతో సమన్వయంతో సమర్ధవంతంగా కార్యక్రమాలను నిర్వహించడం పట్ల ఆమె హర్షం వ్యక్తం చేశారు. విద్యార్థులు నాయకత్వం, సమన్వయం చేస్తూ పనిచేయడం వారి నైపుణ్యాలను ప్రస్ఫుటం చేసాయన్నారు. కార్యక్రమంలో విభాగాధిపతి డాక్టర్ ఎస్. అరుణ, అధ్యాపకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు. అనంతరం వర్సిటీ రిజిస్ట్రార్ ఆచార్య నిరంజన్‌ను సత్కరించి, జ్ఞాపికను బహూకరిం చారు.

## పరిశోధనల ద్వారా విద్యలో రాణించాలి



భీమునిపట్నం : విశాఖపట్నం, ది ప్రెసిడెన్షియల్ స్కూల్ భారత ప్రభుత్వం, భూగర్భ సైన్స్ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ నాచురల్ హిస్టరీ సొసైటీ ఆఫ్ ఇండియా డిపార్ట్‌మెంట్ ఆఫ్ ఫారెస్ట్ మరియు హిస్టరీ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ నాచురల్ హిస్టరీ పార్క్ మ్యూజియం రీసెర్చ్ ఇనిస్టిట్యూట్ ట్రస్ట్, విశాఖపట్నం వారి సహాయ సహకారాలతో భీమిలి క్యాంపస్ వద్ద 12న అంతర్జాతీయ ఇందిరా నేషనల్ ఫాసిల్ డేను నిర్వహించారు. ఈ విధమైన ప్రదర్శన నిర్వహించడం ద్వారా నవ యువతరానికి ప్రకృతి, అందులోని పరిణామాలు మరియు సహజసిద్ధమైన భూగర్భ చరిత్ర గురించి అవగాహన కల్పించడం జరుగుతుందని గోవా యూనివర్శిటీ ప్రొఫెసర్లు పేర్కొన్నారు. దీనిని తెలుసుకుని భూగర్భంలో జరుగు వివిధ రూపాలైన శిలాజము, ధాతువు, భూమిలోనుండి తవ్వి ఎత్తబడిన శిలారూపమైన జంతుసంబంధమైన శిలాఖనిజములు చూచుట ద్వారా విజ్ఞానం పెంచుకొనుటకు దోహదకారకమవుతుందని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గోవా యూనివర్శిటీ ప్రొఫెసర్ కొత్తి మహేందర్, గోవా, అన్నా యూనివర్శిటీ ప్రొఫెసర్ ఆర్ఎం నాగేంద్ర చెన్నయ్, చైల్డ్ పెలివియనతాల్‌జిస్టు మస్ అశ్వద్ధబజు మరియు ప్రొఫెసర్ కె.వి. సుబ్బారావు, ప్రెసిడెంట్ నాచురల్ హిస్టరీ సొసైటీ ఆఫ్ ఇండియా & మెంబర్ సెక్రటరీ, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ నాచురల్ హిస్టరీ పార్క్ & మ్యూజియం ట్రస్ట్, విశాఖపట్నం వారు విద్యార్థులతో ముఖాముఖి సంభాషణలు సందేహాలు ఆసక్తిగల విద్యార్థులందరూ తెలుసుకోవాలని ఈ ప్రదర్శన నిర్వహించినట్టు వారు తెలిపారు. ఈ ఎగ్జిబిషన్‌లో విద్యార్థినీ విద్యార్థుల తల్లిదండ్రులు, స్కూలు సిబ్బంది అధిక సంఖ్యలో పాల్గొన్నారు.


**ఈస్ట్ కోస్ట్ రైల్వే**

**ఇ-ప్రొక్యూరుమెంట్ సిస్టమ్**

టెండరు ప్రకటన నెం. PCMM/EP/2018-19/15, తేది. 09.10.2018

ఈ రైల్వేకు సంబంధించిన టెండర్లు ప్రచురించబడే మరియు టెండరు డాక్యుమెంట్లు లభించు భారతీయ రైల్వేల వెబ్‌సైట్: www.ireps.gov.inను చూడవలసినదిగ సప్లయిదారులను కోరుచున్నాము. ఆన్‌లైన్ ఆఫరు దాఖలు చేయుటకు కూడ ఈ సైట్ అనుమతిస్తుంది.

అందరు సప్లయి దారులు/విక్రయదారులు www.ireps.gov.in (వెండర్స్ లాగిన్) సందర్శించుట ద్వారా తమ బిల్లులను ఆన్‌లైనులో దాఖలు చేయవలసినదిగా కోరుచున్నము. సదరు బిల్లులను పరిశీలించి మరియు చెల్లింపు చేయుట కొరకు సిస్టమ్ లోనే అనుమతించబడతాయి.

ప్రిన్సిపల్ చీఫ్ మెటీరియల్స్ మేనేజర్, భువనేశ్వర్

PR.363/J/18-19

# విజయభాను

## సంపాదకీయం

### చర్చనీయాంశంగా 'మీ టూ'

మీ టూ ఉద్యమం సినిమా, మీడియా రంగాలను కుదిపేసింది. ఇప్పుడు రాజకీయరంగాన్ని కూడా తాకటంతో సర్వత్రా చర్చనీయాంశమవుతున్నది. ఇప్పటికే ఆయా రంగాల్లో ఎంతో లబ్ధ ప్రతిష్టులైనవారు ఈ లైంగిక వేధింపుల ఆరోపణలతో ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు. ఈ సమయంలో తాజాగా కేంద్ర విదేశాంగ శాఖ సహాయ మంత్రి ఎంజే అక్బర్‌పై కూడా లైంగిక వేధింపుల ఆరోపణలు రావటం దిగ్భ్రాంతికర విషయం. సామాజిక మాధ్యమాల వేదికగా వెలుగుచూస్తున్న ఘటనలను చూస్తే, లైంగిక వేధింపులకు వేదికకాని రంగం, వ్యవస్థ అంటూ లేదేమో అనిపిస్తున్నది. తనుశ్రీ దత్తా మొదలు కంగనా రనౌత్, గాయని చిన్మయి, గుత్తా జ్వాలా దాకా రోజుకొకరుగా తాము ఎదుర్కొన్న చేదనుభవాలను చెబుతున్నారు. ఆ ఘటనలు వారిని ఎంత తీవ్రంగా మానసికంగా, శారీరకంగా కుంగదీశాయో వాపోతున్నారు. సమాజంలో పెద్ద మనుషులుగా చెలామణి అవుతున్న వారు ఎంతటి గో-ముఖ వ్యాఘ్రాలో చూపెడుతున్నారు. ఈ నేపథ్యంలోనే వ్యక్తులుగా, బాధితులుగా ఆయారంగాల్లో వారి ప్రగతి ముగిసిపోయింది. అంతేకాదు జీవితమే ముగిసినంతంగా అన్నివిధాలా నష్టపోయిన వారూ ఉన్న ఉదంతాలున్నాయి. ఇలాంటి అమానవీయ ఘటనలు అభివృద్ధిచెందిన నాగరిక సమాజానికి ప్రతీకలుగా, వేదికలు గా చెప్పుకుంటున్న వ్యవస్థల్లోనూ ఉండటమే నేటి విషాదం. మీ టూ ఉద్యమం మన దేశంలో ఏడాది కిందట మొదలై బాలీవుడ్ నుంచి తెలుగు చిత్రసీమకు చేరుకోవటమే కాదు మీడియా రంగానికి కూడా విస్తరించి మొత్తంగా సమాజాన్ని కుదిపేస్తున్నది. నిజానికి అమెరికాలో 2006లో జరిగిన ఓ ఘటన మీ టూ ఉద్యమానికి ఊపిరిపోసింది. న్యూయార్క్‌కు చెందిన తరానా బర్క్ గాల్స్ ఫర్ జెండర్ ఈక్విటీ సంస్థలో ప్రోగ్రాం డైరెక్టర్‌గా పనిచేసేది. అమ్మాయిల సమానహక్కులు, సంక్షేమం కోసం పనిచేసే ఆమెపైనే రెం డుసార్లు లైంగికదాడి జరిగింది. పరాయి వ్యక్తి చేయి తాకితేనే అసౌకర్యం, కంపరమెత్తే పరిస్థితి ఉంటే, ఏకంగా తన నిస్సహాయతను ఆసరాగా చేసుకొని లైంగిక దాడిచేస్తే ఎంతటి నరకం అనుభవించి ఉంటుందో ఊహించుకోవాల్సిం దే. ధైర్యాన్నంతా కూడదీసుకొని తనకు ఎదురై న భయంకర పరిస్థితులను, బాధను అంతర్జాలంలో పెట్టింది. దీన్ని సామాజిక మాధ్యమాల్లో చూసిన వేలాదిమంది బర్క్‌కు బాసటగా నిలువటమే కాదు, తాము కూడా జీవితంలో ఎదుర్కొన్న చేదనుభవాలను ప్రపంచానికి చాటుతూ మీటూ ఉద్యమాన్ని విస్తృతం చేశారు. ఇప్పుడు పదులు, వందల సంఖ్యలో మహిళలు తాము ఎదుర్కొన్న దాడుల గురించి ధైర్యంగా చెబుతున్నారు. ఈ క్రమంలోనే హాలీవుడ్ నిర్మాత హార్వే వీన్‌స్టెన్ నుంచి తమకు ఎదురైన లైంగిక వేధింపుల గురించి గైనెత్ పాల్ట్రో, ఎంజెలినా జోలీ ప్రపంచానికి చాటి చెప్పటంతో ప్రపంచమం తా విస్తుపోయింది. అంతేకాదు హార్వే బాధితులుగా 12 మంది మహిళలు ముందుకొచ్చి తమ గోడును తెలుపటంతో మహిళలపై జరుగుతున్న దాడుల తీవ్రత ప్రపంచానికి తెలిసివచ్చింది. ఈ ప్రకంపనలు సద్దుమనగక ముందే హాలీవుడ్ దర్శకుడు జేమ్స్ టొబాక్ తమను లైంగికంగా వేధించాడంటూ 38 మంది మహిళలు ముందుకురావటంతో మీటూ ఉద్యమం ఇప్పుడు మహిళల ఆత్మగౌరవ ఉద్యమంగా మారింది. హాలీవుడ్, బాలీవుడ్ మీదుగా దక్షిణాదికి, తెలుగు చిత్రసీమకు విస్తరించిన మీటూ ఉద్యమం అనేకమంది ప్రముఖ వ్యక్తుల అసలు ముఖాలను ముసుగుతీసి చూపుతున్నది. ఆ మధ్యనే కాస్టింగ్ కౌచ్ అనేది తెలుగు చిత్రరంగాన్ని ఏ తీరుగా పట్టిపీడించిందో తెలిసిందే. ఓ టీవీ ఛానల్ మహిళా రిపోర్టర్ సినీరంగంలో అవకాశాల కోసం ప్రయత్నిస్తున్న వర్ధమాన నటిగా 2005లో చేసిన స్టింగ్ ఆపరేషన్ బాలీవుడ్ బండారాన్ని బయటపెట్టింది. ఈ స్టింగ్‌లో ప్రముఖ నటుడు శక్తికపూర్, అమన్‌వర్మ అడ్డంగా దొరికిపోయారు. సినిమాలో వేషాలు కావాలంటే తమ కోరిక తీర్చాలని షరతు పెట్టారు. ఇలా లైంగిక వేధింపులకు పాల్పడిన అహూజాకు న్యాయస్థానం ఏడేండ్ల కారాగార శిక్ష విధించింది. అలాగే పీప్లీ లైవ్‌సినిమా సహ దర్శకుడు మహమూద్ ఫారూఖీకి ఏడేండ్ల శిక్ష పడింది. ఈ జనవరిలో చెన్నై ఎక్స్‌ప్రెస్ సినీ నిర్మాత మొరానీపై లైంగిక వేధింపుల కేసు నమోదైంది. తాజాగా ఆరోపణలు ఎదుర్కొంటున్న సినీరంగ ప్రముఖుల్లో బాలీవుడ్ నటుడు నానా పటేకర్, హిందీ రచయిత, నిర్మాత అలోక్‌నాథ్, జాతీయ పురస్కార గ్రహీత తమిళ గీత రచయిత వైరముత్తు, తమిళ నటుడు రాధారవి, మలయాళ నటుడు ముఖేష్ తదితరులు ఉండటం గమనార్హం. ఎప్పుడో దశాబ్దాల కిందటి విషయాలను ఇప్పుడు తెరమీదికి తేవటంలోని ఔచిత్యాన్ని ప్రశ్నిస్తున్నవారు, అసలు లైంగిక వేధింపుల ఉనికిని నిరాకరిస్తున్న దాఖలాలు లేవు.

# జగన్ సీఎం కావడం తథ్యం

## జిల్లా రాజకీయ వ్యవహారాల సమన్వయకర్త చినశ్రీను



వేపాడ : ప్రజాభిప్రాయం మేరకు వై.ఎస్.జగన్ సీఎం కావడం తథ్యమని జిల్లా రాజకీయ వ్యవహారాల సమన్వయకర్త మజ్జిచిన శ్రీను స్పష్టం చేశారు. మండల కేంద్రం వేపాడలో శుక్రవారం రావాలి జగన్, కావాలి జగన్ కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ మీ అందరి భరోసాతో నియోజకవర్గంలోని కొత్తవలస మండలం గుండా విజయనగరం జిల్లాలో జగన్‌పాదయాత్ర ప్రవేశించడం, 3వేల కిలోమీటర్లు పూర్తి అయిన సందర్భంగా పైలాన్ నిర్మించడం,కొత్తవలసలో భారీ ఎత్తున బహిరంగ సభ నిర్వహించడం రాష్ట్ర వ్యాప్తంగా సంచలనమయిందని శ్రేణులను ఉత్తేజపర్చారు. నియోజకవర్గంలో జగన్ పాదయాత్రకు ముందు నిస్తేజంగా ఉన్న పార్టీని బలోపేతం చేసేందుకు ఆయన సూచన మేరకు నియోజకవర్గంలో పట్టున్న నేతగా గుర్తింపు గల ఇందుకూరి రఘురాజును పార్టీలోకి తీసుకురావడం, సౌమ్యుడు, బలమైన నేతగా గుర్తింపు గల కడుబండి శ్రీనివాసరావుకు నియోజకవర్గ సమన్వయకర్తగా నియమించడాన్ని అందరూ ఆస్వాదిస్తూ జగన్ బహిరంగ సభకు అండగ నిలిచి మీరేంటో నిరూపించారన్నారు. ఇక మండలస్థాయిలో వి.వి.చినరామునాయుడు, నెక్కల నాయుడుబాబు, గుడివాడ రాజేశ్వరరావు, రఘురాజు, మూకల కస్తూరి, ఎస్.అప్పారావులతో పాటు గ్రామస్థాయి నాయకులంతా చేసిన కృషి ఆజన్మాంతం మామదిలో నిలిచి ఉంటుందన్నారు. ఎన్నికలు అయ్యేంత వరకు విభేదాల విడనాటి సమిష్టిగా పార్టీ బలోపేతానికి కృషి చేసి జిల్లాలో బొత్స నాయకత్వానికి ఎదురు లేదని నిరూపించాలన్నారు. మీరిచ్చిన స్ఫూర్తితోనే జిల్లాలోని ఐదు బహిరంగ సభలువిజయవంతమయ్యాయని అధికారంలోకి రాగానే అందరికి గౌరవ ప్రదమైన స్థానం కల్పిస్తామన్నారు.పార్టీని మరింతగా బలోపేతం చేసి మన ఎమ్మెల్యే అభ్యర్థి కడుబండి శ్రీనివాసరావును గెలిపించేందుకు అందరూ నడుంబిగించాలని పిలుపునిచ్చారు. నియోజకవర్గ సమన్వయకర్త కడుబండి మాట్లాడుతూ దైవసంకల్పం మేరకే వైఎస్ జగనన్న మీ ముందుంచారని, అందరం కలసికట్టుగా పనిచేసి జగన్‌ను సీఎం చెద్దామన్నారు. ప్రణాళికాబద్ధంగా వ్యవహరించి చంద్రబాబు స్థానిక ఎమ్మెల్యే కోళ్ల అవినీతిని ప్రజలముందుంచి మద్దతును కోరుదామన్నారు. పార్టీ సీనియర్ నేత నెక్కలనాయుడుబాబు మాట్లాడుతూ ప్రతిపథకంలో అవినీతి జోడించి వాటాలు పంచుకున్న కోళ్లకు కొరడా దెబ్బలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వి.వి.చినరామునాయుడు, గుడివాడ రాజేశ్వరరావు, ముమ్ములూరి జగ్గిబాబు, ఎస్.అప్పారావు, మూకల కస్తూరి తదితరులు మాట్లాడుతూ జగన్ రూపొందించిన నవరత్నాలను ప్రతి ఇంటికి తీసుకుపోదామన్నారు. మండల పార్టీ కన్వీనర్ మెరపల సత్యనారాయణ, అధ్యక్షతన జరిగిన రావాలి జగన్ - కావాలి జగన్ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

# బీజేపీ, టీడీపీలు నిరుద్యోగ యువతను మోసం చేశాయి



విజయనగరం : విజయనగరం టౌన్‌లో గల 12వ వార్డులలో ఇంటింటికి కాంగ్రెస్ ప్రచారం చేయడం జరిగింది. ఈ సందర్భంగా పార్టీ నాయకులు మాట్లాడుతూ రాహుల్‌గాంధీ ఆలోచనలు ఎప్పుడు యువత కోసం, వారి ఉపాధి కోసం నిరంతరం కృషి చేయడం జరుగుతుందన్నారు. 2014లో అధికారంలోనికి వచ్చి బిజెపి, టిడిపిలు నిరుద్యోగ యువతకు మోసం చేయడం జరిగిందన్నారు. ప్రధానమంత్రి మోదీ ప్రతి సంవత్సరం 15 లక్షల ఉద్యోగ కల్పన, ఉపాధి అవకాశాలు కల్పించడం జరుగుతుంది అనడం పచ్చి అబ్బదంగా పేర్కొన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు బాబు వస్తే, జాబు వస్తుందతి అని చెప్పిన మాటలు నేటికి అమలు కాకపోవడం దారుణమన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు డోల శ్రీనివాసరావు, శనమునేటి శ్రీనివాస్, సుంకరి సతీష్‌కుమార్, కోట్ల మోహన్‌రావు, మురళి, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# త్రాగునీటి ఇబ్బందులు పరిష్కరించడానికి చర్యలు



విజయనగరం : పట్టణ ప్రజల త్రాగునీటి ఇబ్బందులను పరిష్కరించడానికి చర్యలు తీసుకుంటున్నామని విజయనగరం శాసనసభ్యురాలు మీసాల గీత, మున్సిపల్ చైర్మన్ ప్రసాదుల రామకృష్ణ అన్నారు. శుక్రవారం ఎమ్మెల్యే స్వగృహంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ మాజీ కేంద్రమంత్రి అశోక్‌గజపతిరాజు సూచనల మేరకు ప్రతీవార్డులో రెండు బోర్లవద్ద మోటార్లు ద్వారా నీటిని సరఫరా చేసే పైలెట్ ప్రాజెక్టును ప్రారంభిస్తున్నామని తెలియజేశారు. ముసిడిపల్లి పథకం ద్వారా నీరు సరఫరా అవుతున్న 24 వార్డులలో పుష్కలంగా మంచినీరు లభించే 50 బోర్లను గుర్తించి, వాటికి మోటార్లు ఏర్పాటు చేసి ప్రజలకు నీటిని సరఫరా చేస్తామన్నారు. అలాగే ట్యాంకర్లద్వారా కూడా నీటిని సరఫరా చేస్తామన్నారు. అలాగే ముసిడిపల్లి పథకం వద్ద ఏర్పడిన సమస్యను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకుని వెళ్లి తాటిపూడి రిజర్వాయర్ నుండి అధికారికంగా నీటిని విడిచిపెట్టుటకు అవకాశం కల్పించమని కోరతామన్నారు. జిల్లాలో 32 గ్రామాలకు, విశాఖపట్నంనకు తాటిపూడి రిజర్వాయర్ నుండి నీటిని సరఫరా చేస్తున్నారని, అలాగే విజయనగరం పట్టణానికి కూడా నీటిని కేటాయించవలసిన ఆవశ్యకత ఉందన్నారు. అలాగే చంపావతి నీటి పథకం వద్ద 10ఎంఎల్‌డి నీటిని అధనంగా సేకరించడానికి చర్యలు తీసుకున్నామన్నారు. రెండు నెలల్లో ఈ ప్రక్రియ పూర్తవుతుందన్నారు. అలాగే గడిగెడ్డ రిజర్వాయర్ నుండి కూడా నీటిని తీసుకురావడానికి కృషి చేస్తామన్నారు. భవిష్యత్‌లో రామతీర్థసాగర్‌ను పూర్తిచేసి త్రాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం కల్పించమని ప్రభుత్వ పెద్దలను కోరతామన్నారు. అలాగే గోదావరి జలాలు విశాఖపట్నంనకు వస్తే, తాటిపూడి నీటిని పూర్తిగా విజయనగరంనకు కేటాయించడానికి ప్రభుత్వం ప్రణాళికలను సిద్ధం చేస్తోందన్నారు. గత 10 సంవత్సరాల కాంగ్రెస్ పరిపాలనలో ముందస్తు జాగ్రత్తలు తీసుకోక పోవడంతో పట్టణంలో త్రాగునీటి సమస్య ఏర్పడిందన్నారు. త్రాగునీటి సమస్యకు కాంగ్రెస్ హయాంలో జరిగిన ఇసుక దోపిడీయే ప్రధాన కారణమన్నారు. త్రాగునీటి సమస్యను రాజకీయం చేయడం దురదృష్టకరమన్నారు. ప్రతిపక్షనేతలు మాటలు హాస్యాస్పందంగా ఉన్నాయన్నారు. అశోక్ గజపతిరాజు రాష్ట్రమంత్రిగా, ప్రసాదుల కనకమహాలక్ష్మి మున్సిపల్ చైర్‌పర్సన్‌గా ఉన్నకాలంలో ముసిడిపల్లి పథకం రూపాంతరం చెంది, 20 సంవత్సరాలు పాటు ఎలాంటి ఇబ్బందులు లేకుండా త్రాగునీటిని అందజేసిందన్నారు. అలాంటి పథకంపై విమర్శలు చేయడం హాస్యాస్పదంగా ఉందన్నారు. ఈ సమావేశంలో మున్సిపల్ కౌన్సిలర్లు రొంగలి రామారావు, మైలపల్లి పైడిరాజు, మున్సిపల్ ఇంజనీర్ మత్స్యరాజు తదితరులు పాల్గొన్నారు. అనంతరం మున్సిపల్ కార్యాలయంలో చైర్మన్ చాంబర్‌లో వాటర్‌వర్క్స్ అధికారులతో చైర్‌పర్సన్ ప్రసాదుల రామకృష్ణ సమీక్ష నిర్వహించారు. రెండు మూడు రోజుల్లో పైలెట్ ప్రాజెక్టు పనులను పూర్తి చేయాలని ఆదేశించారు.

## కవి సమయం

### దైవ సమానులు

నిస్వార్థ తత్వంతో పదిమందితీ మంచిగా వుంటూ
వారి శ్రేయస్సే పరమావధిగా భావిస్తూ
త్రికరణ శుద్ధిగా సమాజ సేవ చేయు
మానవులు దైవ సమానులు
మానవ సేవే మాధవసేవ
హృదయశుద్ధి కలిగి
ఎల్లవేళలా సమాజ శాంతి కాంక్షించే
మహనీయులను అనుసరించడం అభిలషణీయం
సమాజ చైతన్యానికి నడుం బిగించి
సర్వాన్ని త్యాగమొనరించి
విశ్వశాంతికి కంకణం కట్టుకున్న
మహానుభావులు దైవానితో సమానం
అట్టి వారు సర్వదా ఆ పరమేశ్వరునికి ప్రీతిపాత్రులు
వారే మనకు మంచి దారి చూపగల సమర్థులు

... కవిత రచన
సి .ప్రతాప్
సెల్ నెం : 9136827102

## పంచాంగం

| మాసం : ఆశ్వయుజ; తిథి : చవితి ఉ.6.42; అనూరాధ మ.1.43; రా.వ.7.38ల 9.20. | శనివారం 13-10-2018 |
|---|---|

a **మేషం** : ఇతరులకు వాహనం ఇవ్వడంవల్ల ఇబ్బందులను ఎదుర్కుంటారు. వృత్తి, వ్యాపారాలలో ఆటంకాలు తొలగిపోతాయి. వస్త్ర, బంగారం, వెండి ఫ్యాన్సీ వ్యాపారాల్లో పోటీతత్వం అధికంగా ఉంటుంది. రుణం ఏ కొంతైనా తీర్చాలన్న మీ సంకల్పం నెరవేరగలదు. స్త్రీలు భేషజాలకు, మొహమాటాలకు పోవటం మంచిది కాదు.
b **వృషభం** : ఉద్యోగస్తులు, రాజకీయనాయకులు సభలు, సమావేశాలలో హుందాగా వ్యవహరించి అందరినీ ఆకట్టుకుంటారు. కానివేళలో ఇతరుల రాక ఇబ్బంది కలిగిస్తుంది. స్త్రీల ఆలోచనలు పొదుపు దిశగా కొనసాగుతాయి. దైవదీక్షలు, సేవా కార్యక్రమాలపట్ల ఆసక్తి పెరుగుతుంది. విద్యార్థులు, ఉపాధ్యాయుల తీరును గమనించి మెలగాల్సి ఉంటుంది. c **మిథునం** : ఉపాధ్యాయులకు విద్యార్థుల వల్ల సమస్యలు తలెత్తే ఆస్కారం ఉంది జాగ్రత్త వహించండి. స్త్రీలకు అయిన వారి రాక సంతోషం కలిగిస్తుంది. సిమెంటు, కలప, ఐరన్, ఇటుక, ఇసుక వ్యాపారులకు కలిసిరాగలదు.
d **కర్కాటకం** : స్త్రీలు చీటికి, మాటికి అసహనం, చికాకులు అధికమవుతాయి. అయిన వారిని, ఆప్తులనువిందు భోజనానికి ఆహ్వానిస్తారు. ఆకస్మిక ప్రయాణాలు వాయిదాపడతాయి. నిరుద్యోగులు ఒక ప్రకటన పట్ల ఆకర్షితులవుతారు. బ్యాంకులు, ఆర్థిక సంస్థలతో పనులు పూర్తవుతాయి. స్థిరాస్తుల కొనుగోలు యత్నాలు అనుకూలిస్తాయి. e **సింహం** : స్త్రీలతో సంభాషించేటపుడు సంయమనం పాటించండి. ప్రయాణాల్లో అధిక శ్రమ ఎదుర్కొనక తప్పదు. ప్లీడర్లకు, ప్లీడర్ గుమస్తాలకు వృత్తిపరమైన చికాకులు తప్పవు. పోస్టల్, ఎల్.ఐ.సి, ఏజెంట్లకు పురోభివృద్ధి. f **కన్య** : స్త్రీలతో సంభాషించేటపుడు సంయమనం పాటించండి. ప్రయాణాల్లో అధిక శ్రమ ఎదుర్కొనక తప్పదు. ప్లీడర్లకు, ప్లీడర్ గుమస్తాలకు వృత్తిపరమైన చికాకులు తప్పవు. పోస్టల్, ఎల్.ఐ.సి, ఏజెంట్లకు పురోభివృద్ధి. వ్యవసాయ, తోటల రంగాల వారికి నూతన ఆలోచనలు స్ఫురిస్తాయి. ఖర్చులు అధికమవుతాయి. g **తుల** : స్త్రీలతో కలహములు, అన్ని కార్యముల యందు విఘ్నములు ఎదుర్కొంటారు. కొత్త పనులు చేపట్టకుండా ప్రస్తుతం చేస్తున్న వాటి పైనే శ్రద్ధ వహించండి. పత్రికా సిబ్బందికి వార్తల ప్రచురణలో పునరాలోచన మంచిది. ఏ వ్యక్తితీ అతి చనువు ఇవ్వటం మంచిది కాదు. రుణాలు, పెట్టుబడుల కోసం ప్రయత్నిస్తారు. h **వృశ్చికం** : కుటుంబ అవసరాలకు, మీ సంతానం కోసం ఫీజులు, బిల్లులవు చెల్లి స్తారు. వృత్తుల్లో వారికి గుర్తింపు లభిస్తుంది. ముక్కుసూటిగా పోయే మీ తీరు ఇబ్బందులకు దారితీస్తుంది. ప్రింటింగ్, స్టేషనరీ రంగంలోని వారికి పనివారలతో చికాకులను ఎదుర్కుంటారు. i **ధనుస్సు** : ఆర్థిక లావాదేవీలు, కుటుంబ సమస్యలు సమర్థంగా పరిష్కరిస్తారు. ఉద్యోగస్తులకు అధికారుల తీరు నిరుత్సాహం కలిగిస్తుంది. ఒక అవసరానికి ఉంచిన ధనం మరో ఖర్చుకు వినియోగించవలసి వస్తుంది. స్త్రీలు తేలికగా మోసపోయే ఆస్కారం కలదు. కాంట్రాక్టర్లకు, బిల్డర్లకు ఒత్తిడి, పనివారలతో చికాకులు తప్పవు.. j **మకరం** :ఉపాధ్యాయులకు నూతన వాతావరణం, పరిస్థితులు ఆందోళన కలిగిస్తాయి. సంఘంలో పలుకుబడి గల వ్యక్తుల సహకారంతో మీ పనులు సానుకూలమవుతాయి. ఒంటెత్తు పోకడ మంచిది కాదని గమనించండి.



# జగన్మాత మదుర మీనాక్షి

## సంకీర్తన

జగన్మాత మీనాక్షి వెలసిన క్షేత్రం తమిళ నాడులోని మదురై. లయ కారకుడైన పరమేశ్వరుడు సుందరేశ్వరుడిగా ఇక్కడ నెలకొని వున్నారు. మీనాక్షి, సుందరేశ్వరుల ఆశీస్సులతో పునీతమైన మహాక్షేత్రమిది. ద్రవిడ వాఙ్మయానికి వేల సంవత్సరాలనుంచి మదురై క్షేత్రం కేంద్రంగా ఉంది.వైగై నది తీరంలోని ఈ క్షేత్రం నిత్యం వేలాదిమంది భక్తులతో సందడిగా ఉంటుంది. 2500 ఏళ్ల క్రితమే సుందరేశ్వర్ ఆలయం (మీనాక్షి అమ్మవారి ఆలయం) నిర్మించారని చారిత్రక ఆనవాళ్లు తెలుపుతున్నాయి. ఈ గుడి ఆ కాలపు జీవనవిధానాన్ని ప్రతిబింబిస్తుంది. అద్భుతమైన శిల్ప, చిత్ర కళారీతులతో ఉన్న ఈ దేవాలయం తమిళ సంస్క ృతికి చిహ్నం. దీని గురించి తమిళ సాహిత్యంలో పురాతన కాలం నుంచి ప్రస్తావిస్తున్నారు.

స్థల పురాణం

మదురై పాలకుడు మలయధ్వజ పాండ్య చేసిన ఘోర తపస్సుకు మెచ్చి పార్వతి దేవి చిన్న పాప రూపంలో భూమ్మీదకు వచ్చింది. ఆమెను పెళ్లాడటానికి శివుడు సుందరేశ్వరుడుగా అవతరించాడు. అమ్మవారు పెరిగి పెద్దదై ఆ నగరాన్ని పాలించసాగింది. విష్ణుమూర్తి తన చెల్లి పెళ్లి చేయడానికి వైకుంఠం నుంచి బయలు దేరుతాడు. అయితే సమయానికి రాలేకపోతాడు. స్థానిక దేవుడు పవలాక



వివాహాన్నే ప్రతి ఏటా 'చిత్తిరై తిరువళ'గా వేడుకగా నిర్వహిస్తున్నారు.

తెలుగు నాయక రాజులతో పునర్ నిర్మాణం

శైవ తత్వశాస్త్రానికి చెందిన తిరుజ్ఞాన సంబన్‌దార్ ఈ ఆలయం గురించి ఏడవ శతాబ్దంలో పేర్కొన్నాడు. అనంతం ఖిల్జీ సేనాని దురాక్రమణదారుడు మాలిక్ కఫూర్ దీన్ని కూల్చి వేయించినట్లు చెప్తారు. ఈ దాడిలో గుడికి సంబంధించిన ఆనవాళ్లన్నీ ధ్వంసమైపోయాయి. 16వ శతాబ్దంలో మదురై మొదటి నాయక రాజు విశ్వనాథనాయకుడు ఈ గుడి పునర్నిర్మాణానికి పూనుకున్నాడు. తరువాత తిరుమల నాయక రాజు దీని అభివ ృద్ధికి పెద్ద ఎత్తున ధన సహాయం చేశాడు. ఈ ఆలయం నలుదిక్కులా నాలుగు ఎత్తైన రాజగోపురాలతో గంభీరంగా కనబడుతుంది. సుందరపాండ్యన్, పరాక్రమ పాండ్యన్‌లు 13,14 శతాబ్దాల్లో తూర్పు, పశ్చిమ గోపురాలను, 16వ శతాబ్దంలో శివ్వంది చెట్టియార్ దక్షిణ గోపురాన్ని కట్టించారని స్థల పురాణం. తూర్పు గోపురం సమీపంలో అష్టలక్ష్మి మండపం ఉంటుంది. ఇక్కడ మొత్తం 16 గోపురాలు ఉన్నాయి. గుడి సంప్రదాయం ప్రకారం మొదట మీనాక్షీ అమ్మవారిని దర్శించుకోవాలి. కానీ ఇక్కడికి రావాలంటే తూర్పు వైపున ఉన్న అష్టలక్ష్మి మంటపం ద్వారా ఆలయ ప్రవేశం చేయాలి. చూపరులను కట్టిపడేసే మరో అద్భుత నిర్మాణం స్వర్ణ కమల తటాకం. ఆలయ ప్రవేశ ద్వారంపై అమ్మవారి కల్యాణ ఘట్టాలు శిల్పాల రూపంలో చెక్కబడ్డాయి.ఈ మంటపాన్ని తిరునల్వేలిలోని పురాతన నెల్లయార్ దేవాలయం నమూనాలో నిర్మించారు. చెప్పుకోవడానికి వేయి స్తంభాలు అంటున్నా ఇక్కడ చెక్కినవి మొత్తం 985 మాత్రమే. దీన్ని భారతీయ పురావస్తుశాఖ వారు నిర్వహిస్తున్నారు.

# రిజిస్ట్రేషన్లపై విజిలెన్స్ దర్యాప్తుచేపట్టాలి

యానాం: ప్రభుత్వ నిబంధనలకు విరుధంగా జరుగుతున్న రిజిస్ట్రేషన్లపై ప్రభుత్వం విజిలెన్స్ దర్యాప్తుచేపట్టి చట్టపరంగా చర్యలు చేపట్టాలని పలువురు డిమాండ్ చేశారు. స్థానిక సబ్‌రిజిస్ట్రర్ కార్యాలయంలో ఇళ్ళ స్థలాలకు రిజిస్ట్రేషన్లు చేయాలంటే టౌన్‌ప్లానింగ్ అనుమతులు తప్పని సరిగా ఉండవలసి ఉన్నప్పటికీ ఆ నిబంధనలను తుంగలో తొక్కి సబ్ రిజిస్ట్రర్ ముడుపులకు ఆశపడి జోరుగా రిజిస్ట్రేషన్లు చేస్తున్నారని దీనిపై విజిలెన్స్ దర్యాప్తు త్వరతగతిన చేపట్టాలన్నారు. రెవెన్యూ డిప్యూటీ తహశీల్దారులు ఇన్ ఛార్జి సబ్ రిజిస్ట్రర్లుగా నియమించడం జరగుతుంది. అయితే రిజిస్ట్రేషన్లకు వచ్చేవారి దగ్గరనుండి అక్రమంగా నగదు వసూలుచేయడం విరుద్ధం అన్నారు. ఇన్‌ఛార్జి సబ్‌రిజిస్ట్రర్ కాలంలో జరిగిన రిజిస్ట్రేషన్లు అన్ని అక్రమమని వాటిని రద్దుచేసి చేసిన అధికారులను తక్షణం సస్పెండ్‌చేయాలని డిమాండ్ చేశారు. రిజిస్ట్రేషన్‌కు కావలసిన నియమనిబంధనలను పాటించకుండా ముడుపుల ముసుగులో రిజిస్ట్రేషన్లు జరగుతున్న తీరు ఆందోళన కలిగిస్తుందన్నారు. ఇదే విధనం ఏళ్ళ తరబడి కొనసాగుతున్న దర్యాప్తుచేపట్టకపోవడం ప్రజల్లో అధికారలుపై నమ్మకం సన్నగిల్లు తుందన్నారు.

ఈ వ్యవహారంపై పుదుచ్చేరి లెఫ్టినెంట్ గవర్నర్ కిరణ్‌బేడీకి, విజిలెన్స్ అధికా రులకు స్థానిక పరిపాలనాధికారి సిఫార్సు చేయాలని డిమాండ్ చేసారు. అన్ని శాఖలలో అవినీతి పెచ్చుమీరిపోతుందని దీనిని అరికట్ట వలసిన బాధ్యత పుదుచ్చేరి ఉన్నతాధికారులపై ఉందని వారు అన్నారు. ఈ విషయంపై అవ సరం అయితే న్యూఢిల్లీ విజిలెన్స్ అధికారులకు ఫిర్యాదుచేయనున్నట్లు పలువురు కొనుగోలు దారులు హెచ్చరించారు.

## అనంతగిరి మండలంలో
# రావాలి జగన్ - కావాలి జగన్ కార్యక్రమం



అనంతగిరి: మండలం జీనబాడు పంచాయతీలో జీనబాడు, పెద్దగంగవరంలో వైయస్సార్ కాంగ్రెసు పార్టీ అరకు నియోజకవర్గ సమన్వయ కర్త చెట్టి.ఫాల్గుణ ఆధ్వర్యంలో రావాలి జగన్ - కావాలి జగన్ కార్యక్రమంలో జీనబాడు-255 పోలీంగ్‌బూత్‌లో గ్రామ ప్రజలతో వారి సమస్యలు అడిగి తెలుసుకుని జగన్ అన్నా నాయకత్వంలో సమస్య పరిష్కార దిశగా ముందుకు వెళ్లద్దాం, పెద్దగంగవరం-256 పోలీంగ్ బూత్‌లలో కొండవీధి, భగతవీధి, రాజ-కోలనీ గడప గడపకు వెళ్లి నవరత్నాలు ప్రాముఖ్యత గురించి పాల్గుణ వివరిస్తున్నపుడు అక్క, చెల్లెలమ్మలు కలిసి ఊర్లో నీటి ఎద్దడి తీవ్రంగా ఉందని వాపోయారు, వైయస్సార్ కాంగ్రెసు పార్టీ ప్రభుత్వం వస్తే పెన్షన్లు రూ. 2000 ఇస్తారు , ఆరోగ్య శ్రీ ఇలాంటి నవరత్నాల పథకాల అమలు చేస్తారు. కనుక గిరిజన ప్రజలందరూ వైయస్సార్ సిపి పార్టీ జగన్‌కి సపోర్ట్ చేయాలని ఆయన కోరారు. స్థానిక ప్రజలు కనీసం ఉండటానికి ఇల్లు లేక పురిగుడిసెలలో బ్రతుకులు దయనీయంగా జీవిస్తున్నాము అని వారి బాధ చెప్పసాగారు , జగన్మోహన్ రెడ్డి సి.ఎం అయితే మా బతుకులు బాగుంటుంది కోరుకొంటున్నాము. జై జగన్ జై జై జగన్ అంటూ నినాదాలు చేస్తూ సోదరి, సోదరులకు చిరునవ్వులతో పలకరిస్తు జగన్ ప్రవేశ పెట్టిన నవరత్నాల పథకాలను ప్రజల్లోకి విశేష స్పందన లభిస్తోంది అని స్థానిక ప్రజలు జగన్మోహన్ రెడ్డి అంటే ఎంతో అభిమానంతో ఉన్నారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో పెదకోట మాజీ సర్పంచ్ జంగం పెంటన్నదొర గేశ్వరరావు, సతీష్ యువ జన నాయకులు లక్ష్మణ్ జాలాడ పోలీంగ్ బూత్ కన్వీనర్, కోటాన దేవనాయుడు, అక్కు నాయుడు మాజీ వైస్ సర్పంచి, రామనాయుడు, పి.కోటి, పాంగి.దేముడు, చిన్న దేముడు, బసవన్న దొర, పోలింగ్ బూత్ కమిటీ మెంబర్లు, కార్యకర్తలు, అభిమానులు, ప్రజలు పాల్గొన్నారు.

# గొల్లపాలెంలో పారిశుద్ధ్య పనుల పరిశీలన

కాజులూరు : మండలంలోని గొల్లపాలెం, ఆర్యావటం జగన్నాథగిరి, చేదివాడ, దుగ్గుదురు గ్రామాలలో రామచంద్రపురం, ఆర్డీవో రాజ శేఖర్, తహశీల్దార్ ఎస్ పోతురాజు పర్యటించారు. ఈ సందర్భంగా గ్రామాలలో జరుగుతున్న ప్రత్యేక పారిశుద్ధ్య నిర్వహణ కార్యక్రమాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం వాతావరణంలో అధిక ఉష్ో&ణగ్రతలు, చెదురుమదురు వర్షాలు, ప్రజలు విషజ్వరాల భారీన పడుతున్నారన్నారు. గ్రామాలలో అపరిశుభ్రత వాతావరణం వ్యాధుల విజృంభణకు కారణమవుతుందన్నారు. పంచాయతీ సిబ్బంది ఎప్పటికప్పుడు వీధులలో మురికీ, చెత్త పేరుకు పోకుండా తగుజాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి కోటేశ్వరరావు, రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

**శరన్నవరాత్రుల ఉత్సవాలు**

కాజులూరు: మండలంలో పలు గ్రామాలలో బుధవారం దేవీశరన్నవరాత్రులు మహోత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. ఇందులో భాగంగా పలు గ్రామాలలో భక్తులు భవానీ దీక్షలు ప్రారంభించారు. ప్రతిరోజు పూజా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు.

# విజయవాడ దుర్గమ్మవారికి సారె,చీర..



అన్నవరం: తూ.గో.జిల్లా ప్రముఖ పుణ్యక్షేత్రము అన్నవరం శ్రీ వీరవెంకట సత్యనారాయణ స్వామివారి దేవస్థానం తరపున దశరా నవరాత్రి మహోత్సవాలును పురష్కరించుకొని విజయవాడ ఇంద్ర కీలాద్రిపై పూజలు అందుకొంటున్న కనకదుర్గమ్మ వారికి సారె, చీర, పసుపు, కుంకుమ, గాజులు, పట్టు వస్త్రములు, ఫల, పుష్పాలు మరియు ఇతర ద్రవ్యాలను దేవస్థానం ఈవో మారిశెట్టి.జితేంద్ర దంపతులు అందజేశారు. సత్యదేవుని సోదరిగా ఉన్న కనకదుర్గమ్మవారికి ప్రతీ సంవత్సరం పుట్టినిల్లు అయినటువంటి అన్నవరం దేవస్థానం తరపున సాంప్రదాయ బద్దంగా అందజేయడం విశేషము. ఈ కార్యక్రమంలో ఏఈవో ప్రసాద్, సూపరింటెండెంట్ బలువు.సత్య శ్రీనివాస్,అనకాపల్లి.ప్రసాద్,రమేష్, సీసీ గణపతి,జోకా.కాశీ తదితరులు పాల్గొన్నారు.

# సంక్షేమ పథకాలు సమృద్ధిగా నెరవేర్చుకోవాలి

కొయ్యూరు : ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలు సమృద్ధిగా నేరవేర్చుకోవాలని స్థానిక ఎంపిడిఒ ఎస్‌కె.రహమాన్ అన్నారు. శుక్రవారం మండలంలోని బట్టపనుకులు పంచాయతీలోని గ్రామదర్శిని కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం పేద ప్రజల గురించి ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేస్తుందన్నారు. నడింపాలెం నుండి తీగలమెట్ట వరకు బిటి రోడ్డు కావాలని గ్రామస్థులు కోరారు. ఎలక్ట్రికల్ స్తంభాలు వేయాలని, కాట్రగెడ్డలో వ్యవసాయానికి సంబంధించి బోర్‌వెల్స్ కావాలని అడిగారు. ఈ సందర్భంగా ఆయన ఉన్నతాధికారుల దృష్టికి తీసుకొనివెళతానన్నారు. అనంతరం గర్భిణీలకు సీమంతాలు చేశారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేకాధికారి పార్వతమ్మ, హౌసింగ్ జేఇ మల్లిఖార్జున్, ఆర్‌డబ్ల్యూఎస్ జెఇ విశ్వతేజ, పిఆర్‌జేఇ బసవేశ్వరరావు, ఐసిడిఎస్ సిడిపిఒ గౌతమి, సూపర్‌వైజర్ ఈశ్వరమ్మ, ఎన్‌ఆర్‌ఇజిఎస్ ఏపిఒ కొండబాబు, వెలుగు ఏపిఎం ఈశ్వరరరావు పాల్గొన్నారు.



జగన్నాథపురం, అక్కయ్యపాలెంలో గల శ్రీకనకదుర్గ అమ్మవారి ఆలయంలో శ్రీ గాయత్రి దేవి అలంకరణతో భక్తులకు దర్శనంమిచ్చారు.

## హనుమంతు వాహనంపై ఊరేగిన వెంకన్న

యానాం: శ్రీభూసమేత శ్రీవెంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలలో హనుమంతవాహనంపై యానాం వెంకన్నను ఊరేగించారు. శుక్రవారం సాయంత్రం వెంకటేశ్వర స్వామి దేవాలయం వద్ద శ్రీకాకతీయ కమ్మ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన హనుమంత వాహనంపై యానాం వెంకన్నను ప్రత్యేకంగా అలంకరించి వేదపండితుల సమక్షంలో పరిపాలనాధికారి దవులూరి సుబ్రహ్మణ్యేశ్వరరావు. దేవస్థాన కమిటీ ఛైర్మన్ కె. ఉమాశంకర్, సంఘ అధ్యక్షులు చేకూరి రామారావు, సంఘ నాయకులు ప్రత్యే పూజలు నిర్వహించారు. భారీ ఎత్తు బాణాసంచుల కాల్పుల నడుమ వివిధ సాంస్కృతిక కార్యక్రమాల మధ్య యానాం వెంకన్నను పురవీధులలో ఊరేగించారు. దారిపొడుగున స్వామివారికి బక్తులు పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని తిలకించేందుకు యానాం పరిసర ప్రాంతాలనుండి వేలదిగా భక్తులు తరలివచ్చారు. తిరుమల తిరుపతి బ్రహ్మోత్సవాల మాదిరిగా ఈ ఉత్సవాలు జరగడం పరిపాటిగా వస్తుంది.

## శ్రీ మీనాక్షి దేవీ అలంకారములో అమ్మవారు



అన్నవరం: తూ.గో.జిల్లా ప్రముఖ పుణ్యక్షేత్రము అన్నవరంలో దేవస్థానం ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న శ్రీ దేవి శరన్నవరాత్ర మహోత్సవాలలో భాగంగా శుక్రవారం దుర్గమ్మవారు శ్రీ మీనాక్షి దేవీ అలంకారములో భక్తులకు దర్శనము ఇచ్చారు.అధిక సంఖ్యలో భక్తులు, గ్రామస్థులు అమ్మవారిని దర్శించుకొన్నారు. అమ్మవారి ఆలయంలో సాయంత్రం సువాసినులచే లలితా స్తోత్ర పారాయణము నిర్వహించారు. అమ్మవారిఆలయంలో వైదిక కార్యక్రమాలను దేవస్థానం పిర్వో తులా.రాముడు పర్యవేక్షిస్తున్నారు.

## బంద్ ప్రతిపక్షాల రాజకీయమే..నల్లా పవన్

అమలాపురం: పెట్రోలు, డిజీల్ దర పెంపును ప్రతి పక్షాలు రాజకీయం చేస్తు ప్రజలను ముఖ్యంగా వినియోగ దారులను మోసం చేస్తున్నారని రాష్ట్ర బి.జె.పి అధికార ప్రతినిధి నల్లా పవన్ ఆరోపించారు. రాష్ట్ర ప్రభుత్వ వైకరిని గమనిస్తున్న ప్రజలు బంద్‌కు మద్దతు తెలపలేదన్నారు. పెట్రోలు, డీసీల్ ధరలు పెరగకుండా రాష్ట్ర ప్రభుత్వం భాద్యతవహించవలసి ఉందని వీటిని జి.యస్.టి పరిధిలోకి తీసికోరావడం వల్ల పెట్రోలు, డిసెల్ ధరలు 20రూ.. ల వరకూ తగ్గుతుందన్నారు. ఏ రాష్ట్రంలో లేనివిధంగా ఆంధ్రప్రదేశ్‌లో బారీస్థాయిలో సేల్‌టేక్సు విధిసుందన్నారు. బి.జె.పి పాలితరాష్ట్రం మహారాష్ట్రలో పెట్రోలియం ఉత్పత్తులను జి.ఎస్.టి పరిధిలోనికి తీసుకువస్తున్నట్లు ఆరాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ప్రకటించారాని అన్నారు. అలాగే మన రాష్ట్రంలోకూడా పెట్రోలు ఉత్పత్తులను జి.ఎస్.టి పరిధిలోనికి తెచ్చేయందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సహకరించకుండా చిల్లరి వేషాలు వేస్తున్నారని అన్నారు.

# అమ్మపేటలో గ్రామదర్శిని

గొలుగొండ : మండలంలో శుక్రవారం అమ్మపేటలో ఏర్పాటైన గ్రామదర్శిని కార్యక్రమంలో భాగంగా తహశీల్దార్ అంబేద్కర్ రేషన్ డిపో, అంగన్వాడీ కేంద్రంతో పాటు గ్రామంలో మరుగుదొడ్లు నిర్మాణాలపై పరిశీలించారు. తాగునీటి సమస్య ఉందని అధికారులదృష్టికి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా తహశీల్దార్ మాట్లాడుతూ తక్షణం తాగునీటి సమస్య పరిష్కారానికి చర్యలు చేపడతామని హామీ ఇచ్చారు. అలాగే గ్రామంలో మరుగుదొడ్లు ప్రతీ ఒక్కరూ వినియోగించాలని కోరారు. అపారిశుద్యం తొలగించే పనులు చేపట్టాలని కార్యదర్శిని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఇన్‌చార్జ్ ఎంపిడిఒ రవికుమార్, ఈఒపిఆర్‌డి త్రిమూర్తులు, ఎంఇఒ నాగేంద్ర, వ్యవసాయాధికారి మధుసూధనరావు, నాయకులు గొల్లి రవి పాల్గొన్నారు.

## ఐసిడిఎస్ ఆధ్వర్యంలో సామాజిక సీమంతాలు

రోలుగుంట : సామాజిక సీమంతాలు గర్భిణీలకు ఎంతో వరమని ఐసిడిఎస్ సిడిపిఒ శ్రీకళ అన్నారు. రోలుగుంట మండలం శరభవరం గ్రామంలో జరిగిన గ్రామదర్శిని కార్యక్రమంలో రాజన్న పేట, శరభవరం 1, 2 అంగన్వాడీలకు సంబంధించి లబ్ధిదారులకు సీమంతాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్తలు ఎన్.మణి, వరలక్ష్మి, రాజన్నపేట రమణమ్మతో పాటు పంచాయతీ కార్యదర్శి, మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.

# తెలుగు టి.వి సీరియల్స్‌కు సెన్సార్ బోర్డు అవసరం..

## తెలుగు భారతి సభలో సామాజికవేత్త శ్రీదేవి డిమాండ్



అమలాపురం: తెలుగు టి.వి చానల్స్ ప్రసారం చేసే సీరియల్స్, కథలు, కథనాల్లో హింస, కుట్రా, అవాంచనీయ సంఘటనలు, అవాస్తావాలు, పగ ప్రతీకారం వంటి సంఘటనలు ఎక్కువైన కారణంగా వాటినియంత్రణ కొరకు ప్రత్యాకంగా ఒక సెన్సర్‌బార్డును ఏర్పాటు చేయవలసిన అవసరం ఉందని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వలు తక్షణం చర్యలు తీసుకొవాలని ప్రముఖ సామాజిక వేత్త, విద్యావేత్త చెల్లిబొయిన శ్రీదేవి అన్నారు. అమలాపురం తెలుగు బారతి సాహిత్య సంస్కృతక సేవాసంస్థ స్థానిక భూపాయ్య అగ్రహారం రామాలయ ప్రాంగణంలో తెలుగు టి.వి చానల్స్‌లోని సీరియల్స, వాటి ప్రాభావం అనేఅంశంపై జరిగిన సభకు అధ్యక్షత వాహించిన శ్రీదేవి ప్రసంగించారు.

టి.వి సీరియల్స్‌లో విజ్ఞాన, వినోద భరితమైన కథలు, కథనాలు, వికాసం కలిగించేలా ఉదాంతాలు ప్రచారం చేయవలసిన ఆవశ్యకత ఎంతైన ఉందని ముఖ్యఅతిధిగా విచ్చేసిన గీతావాద్య విద్యా ప్రవీణ గొల్లకోటి నాగకమల అన్నారు. సభకు ముఖ్యవక్తగా విచ్చేసిన యువ సహితీవేత్త ఆకొండి ధన్వంతరి మాట్లాడుతూ టి.వి సీరియల్స్‌లో హింస, పెరిగిపోయిందని, అందరూ ఆనందంగా సీరియల్స్ చూసేవిధంగా రచయితలు, చానల్ అధినేతలు శ్రద్ధ వహించాలని ధన్వంతరి కోరారు. కుటుంభ వ్యవస్థ విచ్చిన్నం కాకుండా టి.వి సీరియల్స్ ఉండాలని, యువత చైతన్యవంతం అయ్యావిధంగా రచయితలు, టి.వి అధినేతలు చిత్తశుద్ధితో కృషి చేయాలని తెలుగు భారతి ఏకగ్రీవంగా తీర్మానించారు. ఈ కార్యక్రమంలో బి.యస్.రాజు,నల్లా నర్సింహమూర్తి, డాక్టర్ శ్రీపాద రామకృష్ణ, బి.వి.వి. సత్యనారాయణ, ఆకొండి కృష్ణశాస్త్రి, పేరి లక్ష్మీనరసింహం, శిష్టా శ్రీహరి, మాడా రాము, కూచిమంచి వెంకటరాజు, శ్రీగిరి గోపాలకృష్ణ, పోలిశెట్టి అనంతలక్ష్మి, ఆకొండి నాగమణి, శిష్టా రామగోపాల్, పాలగుమ్మి కనకవినాయక, ఆర్ రామ సూర్యనారాయణ, అంకం రంగారావు, ఆకోండి రవీంద్ర పాల్గొన్నారు.

# విద్యతోపాటు క్రీడలలో కూడా రాణించాలి

## ఉపముఖ్యమంత్రి చినరాజప్ప

పెద్దాపురం: విద్యార్థులు విద్యతోపాటు క్రీడలలో కూడా రాణించాలని ఉపముఖ్యమంత్రి చినరాజప్ప అన్నారు. పెద్దాపురం శ్రీప్రకాష్ సినర్జీ స్కూలులో 5 రోజులు పాటు నిర్వహిస్తున్న సిబిఎస్‌సి సౌత్‌జోన్ హేండ్‌బాల్ పోటీలను మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ విద్యకు ప్రాధాన్యతనిస్తూ అదే పట్టుదలతో క్రీడలకు ప్రాధాన్యత ఇవ్వాలని తెలిపారు. ప్రస్తుతం తల్లిదండ్రులు పిల్లలకు క్రీడలపట్ల ప్రోత్సాహం ఇస్తున్నారన్నారు. జిల్లా కేంద్రాలలోనే కాకుండా మండల కేంద్రాలలో కూడా క్రీడా ప్రాంగణాలు ఏర్పాటుకు చర్యలు తీసుకోబడునని తెలిపారు. ఈ పోటీలలో 6 రాష్ట్రాలనుండి 700 మంది విద్యార్థులు పాల్గొనడం అభినందనీయమన్నారు. అదేవిధంగా శ్రీప్రకాషి యాజమాన్యం విద్యతోపాటు ఆటలకు, సాంస్కృతిక కార్యక్రమాలను ప్రోత్సాహించడం అభినందనీయమన్నారు. అనంతరం మంత్రి క్రీడా జ్యోతి వెలిగించి, కపోతాలను బెలూన్లను ఎగరవేసి పోటీలను ప్రారంభించారు.

ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది, హ్యాండ్ బాల్ చైర్మన్ రమేష్, లెఫ్టినెంట్ కమాండర్ కెఎస్‌రావు, ప్రిన్సిపాల్ శ్రీమతి నీరాప్రసాద్, సతీష్, విద్యార్థినులు, తదితరులు పాల్గొన్నారు.

## జీవీయంసీ 53వ వార్డులో
# రావాలి జగన్ - కావాలి జగన్



గాజువాక: జీవీయంసీ 53వ వార్డులో నియోజకవర్గ వైకాపా సమన్వయకర్త తిప్పలనాగిరెడ్డి ఆధ్వర్యంలో రావాలి జగన్-కావాలి జగన్ నిర్వహించారు. శుక్రవారం వార్డులోని వడ్లపూడి, తెలకుల వీధి తదితర ప్రాంతాలలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. గడపగడపకు వెళ్ళి నవరత్నాల పథకాలను వివరించారు. ఈ సందర్భంగా నాగిరెడ్డి మాట్లాడుతూ రానున్న ఎన్నికలలో వైకాపా విజయం ఖాయంమని, రాష్ట్ర ప్రతిపక్షనేత, వైకాపా అధ్యక్షులు వైయస్‌జగన్ ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేసిన వెంటనే నవరత్నాల పథకాలు అమలు చేసి రాష్ట్రాన్ని అభివృద్ధి చేస్తారని అన్నారు.

మాయమాటలతో అధికారం చేపట్టిన తెదేపా ప్రభుత్వానికి ప్రజలు బుద్ధిచెప్పేందుకు సిద్ధంగాఉన్నారని అన్నారు. ప్రజాసమస్యలను పరిష్కరించేందుకే ప్రజా సంకల్ప యాత్రను వైయస్ జగన్ చేపట్టారని, ప్రజసంకల్పయాత్రలో వైయస్‌కు ప్రజలు నీరా జనాలు పడుతున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో వైకాపా నాయకులు చిత్రాడవెంకట రమణ, ప్రగడవేణుబాబు, బొడ్డిగోవింద్, వై.వి.రమణ, చంటి, రాము, లక్ష్మణ, రవి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాల్లో చెరకులో రసనాణ్యత పరిశీలన

రావికమతంః మండలంలో పలు గ్రామాల్లో పలు గ్రామాల్లో చెరకు రసనాణ్యతను పరిశీలిస్తున్నారు.

గోవాడ సుగర్ ఫ్యాక్టరీలో చెరకు క్రషింగ్ నిర్వహించనుండటంతో ఫ్యాక్టరీ అధికారుల బృందం రసనాణ్యత శాంపిల్స్ తీసే కార్యక్రమాన్ని చేపడుతున్నారు. కేన్ ఇన్‌స్పెక్టర్ కృష్ణమూర్తి ఆధ్వర్యంలో ఫీల్డ్ సిబ్బంది లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏఒ కృష్ణమూర్తి మాట్లాడుతూ వచ్చే నెలలో సుగర్స్ క్రషింగ్ ప్రారంభం కానుందన్నారు. రావికమతం, చినపాచిల, తట్టబంద కాటాల పరిధిలో 48వేల టన్నుల అగ్రిమెంట్ ఉందన్నారు. అయితే క్రషింగ్‌కి ముందు ప్రతీ ఏటా రైతు పండించే చెరకు రసనాణ్యత పరిశీలించి దీని ఆధారంగానే చెరకు కటింగ్ పర్మిట్‌లు రైతులకు అందిస్తామన్నారు. అక్టోబర్ 11 నుంచి నవంబర్ 9 వరకూ రసనాణ్యత శాంపిల్స్‌ను గుర్తించడం జరుగుతుందన్నారు. ఈ గుర్తింపు ఆధారంగానే రైతులు ఫ్యాక్టరీకి చెరకు సరఫరా చేసేందుకు గాను కటింగ్ పర్మిట్ అనుమతులు లభిస్తాయన్నారు. ఈ కార్యక్రమలో ఫీల్డ్ సిబ్బంది పులగాయల సత్యనారాయణ, ఎస్.పరదేశినాయుడు పాల్గొన్నారు.

# తిత్లీ సహాయక చర్యలు ముమ్మరం చేయండి

**మొదటి పేజి తరువాయి :**

ఇబ్బందుల్ని, యోగ క్షేమాలను అడిగి తెలుసుకున్నారు. పునరావాస కేంద్రాల్లో ఏర్పాట్లపై సీఎం ఆరా తీశారు. ఇటు మంత్రులు నారాయణ, అచ్చెన్నాయుడు, కళా వెంకట్రావు, ఎంపీ రామ్మోహన్ నాయుడులు కూడా తుఫాన్ ప్రభావిత ప్రాంతాల్లో పర్యటిస్తున్నారు. సహాయక చర్యలతో పాటూ తుఫాన్ బాధితులకు సౌకర్యాలపై దృష్టి పెట్టారు.

**పలాసలోనే ఉంటా.. యుద్ధప్రాతిపదికన పనులు జరిపిస్తా**

తిత్లీ పెను తుపాను ప్రభావంతో తీవ్రంగా నష్టపోయిన శ్రీకాకుళం జిల్లా ఉద్దానం ప్రాంతంలో సీఎం చంద్రబాబు పర్యటిస్తున్నారు. వజ్రపుకొత్తూరు మండలం అక్కుపల్లిలో బాధితులతో సీఎం ముఖాముఖి నిర్వహించారు. తుపానుతో నష్టపోయిన రైతులందర్నీ ఆదుకుంటామని ఆయన భరోసా ఇచ్చారు. తుపాను ప్రభావిత ప్రాంత వాసులకు 50 కిలోల బియ్యాన్ని అందజేస్తామని, విద్యుత్ పునరుద్ధరణ పనులు వేగవంతం చేస్తామని సీఎం హామీ ఇచ్చారు. 194 గ్రామాల్లో సహాయకచర్యలను ముమ్మరం చేశామని.. పలాసలోనే ఉండి యుద్ధప్రాతిపదికన పనులు జరిగేలా చూస్తానని చంద్రబాబు స్థానికులతో చెప్పారు.

**వరద ముంపులో సిక్కోలు గ్రామాలు**
**వరద పోటుతో వంశధార ఉగ్రరూపం**

తిత్లీ తుపాను బీభత్సంతో శ్రీకాకుళం జిల్లా అతలాకుతలమైంది. తుపాను తీరం దాటి 24 గంటలు దాటినా జిల్లావాసులు దాని ప్రభావం నుంచి ఇంకా తేరుకోలేకపోతున్నారు. ఎటువైపు చూసినా నేలకొరిగిన చెట్లు, కూలిన ఇళ్లు, నీట మునిగిన రహదారులు.. ఇలా పరిస్థితి భీతావాహంగా ఉంది. తుపాను ముప్పు తప్పినప్పటికీ.. వరద పోటుతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. జిల్లాలోని అనేక ప్రాంతాలు ఇంకా ముంపులోనే ఉన్నాయి.

**వంశధారకు వరద పోటు**

వంశధార నదిలో వరద నీటి మట్టం పెరగటంతో నది తీర గ్రామాల్లోని ప్రజలు భయాందోళన చెందుతున్నారు. పెద్దమాలపేటలో ఇళ్లలోకి నీరు చేరుకోవటంతో ప్రజలు ఆందోళన చెందుతున్నారు. పెద్దసవలపురం గ్రామాన్ని వరదనీరు చుట్టుముట్టడంతో బాహ్య ప్రపంచంతో సంబంధాలు తెలిగిపోయాయి. పురుషోత్తపురం, వీరమల్లిపేట, అగ్రహారం, పాతపాడు, పర్వతాల పేట, మిర్యాపల్లి, వాడవలస, దబ్బపాడు, ఎల్ఎన్‌పేట తదితర గ్రామాలూ ముంపులోనే ఉన్నాయి. నదిలో నీటిమట్టం మరింత పెరిగితే పంటలు దెబ్బతింటాయని రైతులు ఆందోళన చెందుతున్నారు. వరద ఉధ్ధృతికి దబ్బపాడు గ్రామానికి చెందిన పి.శ్రీనివాసరావు అనే వ్యక్తి గల్లంతయ్యాడు. కొత్తూరు మండలంలో వరద నీరు పోటెత్తడంతో ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు. వంశధార నది నుంచి 1.5 లక్షల క్యూసెక్కుల వరద నీరు ప్రవహించడంతో పెనుగోటివాడ, మాతర, నివాగం, వసప గ్రామాలకు బాహ్య ప్రపంచంతో సంబంధాలు తెగిపోయాయి. వందలాది ఎకరాల్లో వరి, పత్తి, అరటి పంటలకు భారీ నష్టం వాటిల్లింది. ప్రధాన రహదారిపై 10 అడుగుల మేర నీరు ప్రవహిస్తుండటంతో ప్రజలు భయాందోళనకు గురయ్యారు. భారీ ఈదురు గాలులకు మండలం మొత్తం విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. వందలాది విద్యుత్ స్తంభాలు నేలకొరిగాయి. భారీ వృక్షాలు రహదారులపై నేలకొరగడంతో రాకపోకలకు అంతరాయం కలుగుతోంది.









## 33 వార్డులో వైస్సార్ కాంగ్రెస్ నాయకుల పర్యటన



విశాఖపట్నం : శుక్రవారం వైస్సార్ కాంగ్రెస్ పార్టీ ఉత్తరనియోజకవర్గ సమన్వయ కర్త కె.కె.రాజు 33 వార్డు లో పర్యటించి గత రెండు వారాలుగా అనారోగ్యంతో బాధపడుతున్న 33. వార్డు ,బి.సెల్ ప్రెసిడెంట్ దుర్గాప్రసాద్ ఇంటికి వెళ్ళి పరామర్శించి మెడికల్ ఖర్చులు నిమిత్తం ఆర్థిక సాయం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాలకు , వైస్సార్ కాంగ్రెస్ పార్టీ చేదోడుగా ఉంటుందని అన్నారు. అనంతరం వార్డు లో దుర్గాదేవి నవరాత్రి ఉత్సవాలు జరుపుకుంటున్న అమ్మవారి పందిళ్లకు వద్దకు వెళ్లి దర్శించుకొని పూజలు నిర్వహించారు

ఈ కార్యక్రమంలో వార్డు అధ్యక్షులు దుప్పలపూడి శ్రీనివాస్ ,గంగా మహేశ్,ఎండి గౌస్, వార్డు ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## ధర్మాబాద్ కోర్టులో బాబుకు ఊరట

**రీకాల్ పిటిషన్‌కు న్యాయస్థానం అనుమతి - వ్యక్తిగత హాజరు నుంచి మినహాయింపు**

ధర్మాబాద్: ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబుకు మహారాష్ట్రలోని ధర్మాబాద్ న్యాయస్థానంలో ఊరట లభించింది. తనపై జారీ చేసిన బెయిలుకు వీలులేని వారెంట్ (నాన్‌బెయిలబుల్ వారెంట్) వెనక్కి తీసుకోవాలని(రీకాల్) అభ్యర్థిస్తూ చంద్రబాబు తరపున ఆయన న్యాయవాదులు రెండ్రోజుల క్రితం ధర్మాబాద్ కోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై శుక్రవారం విచారణ జరిగింది. చంద్రబాబు తరపున సుప్రీంకోర్టు సీనియర్ న్యాయవాది సిద్ధార్థ లూత్రా, మరో న్యాయవాది సుబ్బారావు వాదనలు వినిపించారు. మహారాష్ట్ర ప్రభుత్వం గోదావరి నదిపై బాబ్లీ ప్రాజెక్టును నిర్మిస్తే ఉత్తర తెలంగాణ ఎడారిగా మారుతుందని తెదేపా అధినేత చంద్రబాబు చేపట్టిన ఆందోళనపై నమోదైన కేసులో ధర్మాబాద్ న్యాయస్థానం విచారణ జరుపుతున్న విషయం తెలిసిందే. 2010 జులై 17న నమోదైన ఈ కేసులో చంద్రబాబు సహా 16 మందికి న్యాయస్థానం నాన్ బెయిలబుల్ వారెంట్ జారీచేసింది.

ఈనెల 15న విచారణకు ముఖ్యమంత్రి చంద్రబాబు సహా నిందితులంతా హాజరు కావాలని న్యాయమూర్తి స్పష్టం చేశారు. ఈ నేపథ్యంలో బుధవారం చంద్రబాబు రీకాల్ పిటిషన్ దాఖలు చేశారు. ఈ కేసు వ్యవహారమై మీడియాలో వివరాలు వచ్చాకే నాపై ఎన్బీడబ్ల్యూ జారీ అయినట్లు తెలిసింది. రాజకీయ ప్రతీకారంతో కేసులో నన్ను ఇరికించారు. దీనికి సంబంధించి సమన్లు/ నోటీసు/ బెయిలబుల్ వారెంట్ నాకు అందలేదు. అభియోగపత్రం దాఖలయ్యాక కూడా కనీసం మొదటి నోటీసూ అందలేదు.

పోలీసులు నమోదు చేసిన సెక్షన్లు తీవ్రమైనవేమీ కావు. ఎన్బీడబ్ల్యూ ఉపసంహరించడానికి ఇది తగిన కేసు. ఉన్నత న్యాయస్థానాలు ఇచ్చిన పలు తీర్పుల నేపథ్యంలో వారెంట్ రీకాల్ సమయంలో నిందితుడు న్యాయస్థానంలో హాజరు కావాల్సిన అవసరం లేదు. ఈ అంశాల్ని పరిగణనలోకి తీసుకొని 2018 జులై 05న జారీచేసిన నాన్‌బెయిలబుల్ వారెంట్‌ను రీకాల్ చేయండి అని ముఖ్యమంత్రి చంద్రబాబు పిటీషన్‌లో కోరారు.

దీనిని పరిశీలించిన న్యాయమూర్తి రీకాల్ పిటిషన్‌ను అనుమతించారు.

## శాంతి భద్రతల పరిరక్షణే ప్రభుత్వ ధ్యేయం

**రాష్ట్ర హెూంశాఖామాత్యులు నిమ్మకాయల చినరాజప్ప**



రావులపాలెం : రాష్ట్ర శాంతిభద్రతలను పరిరక్షించడానికే పోలీసు యంత్రాంగాన్ని మరింత పటిష్టం చేయడానికే ప్రభుత్వం పోలీసు కార్యాలయాలను నిర్మాణం చేయడం జరుగుతుందని రాష్ట్ర హెూంశాఖామాత్యులు నిమ్మకాయల చినరాజప్ప అన్నారు. శుక్రవారం రావులపాలెం పరిధి బండిరేవుపుంత రోడ్‌లో నూతనంగా నిర్మించిన పోలీసు సర్కిల్ కార్యాలయ ప్రారంభోత్సవానికి ముఖ్య అతిధులుగా రాష్ట్ర హెూంశాఖామాత్యులు నిమ్మకాయల చినరాజప్ప, రాష్ట్ర శాసనమండలి డిప్యూటీ చైర్మన్ రెడ్డి సుబ్రహ్మణ్యం, డిజిపి ఆర్‌పి ఠాకూర్ ముఖ్య అతిధులుగా హాజరయ్యారు. ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి నూతనంగా నిర్మించిన సర్కిల్ భవనాన్ని వారు ప్రారంభించారు. ఈ సందర్భముగా ఆయన మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పోలీసు గృహ నిర్మాణ సంస్థఆధ్వర్యంలో రావులపాలెంలో పోలీసు సర్కిల్ భవనాన్ని అనతికాలంలో నిర్మాణం చేసి ప్రారంభించడం అభినందనీయమన్నారు. నేర నిష్పత్తిని తగ్గించేందుకు ప్రభుత్వం పోలీసు యంత్రాంగాన్ని అప్రమత్తం చేసిందని, వీరి సేవలను ప్రతి ఒక్కరు వినియోగించుకోవాలని అన్నారు. గత ఎన్నో ఏళ్ళుగా అద్దె భవనాల్లో పోలీసు కార్యాలయాలు కొనసాగేవని, మన ముఖ్యమంత్రి పోలీసు కార్యాలయాలు అన్ని సౌకర్యాలతో అన్ని హంగులతో శాశ్వత కట్టడాలను నిర్మించే సదుద్దేశంతో స్వంత భవనాలను నిర్మిస్తున్న ఘనత చంద్రబాబుకే దక్కుతుందని, అదే ఒరవడితో ఆంధ్రప్రదేశ్‌లో 73 మోడ్రన్ పోలీస్ స్టేషన్లు నిర్మించ తలపెట్టగా ఇప్పటికి 40 పోలీస్ స్టేషన్లు అందుబాటులోకి వచ్చాయని, లా & ఆర్డర్‌ను మరింత పటిష్టం చేసి, నేరాల సంఖ్యను తగ్గించడానికి రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రత్యేక టెక్నాలజీతో ప్రతి స్టేషనులో అన్ని సేవలు ఆన్‌లైన్ చేసి, పోలీసు సేవలు సామాన్యునికి సైతం అందుబాటులోకి తీసుకొచ్చిన ఘనత మనముఖ్యమంత్రికే దక్కుతుందన్నారు. ఈ కార్యక్రమంలో డిఐజి రవికుమార్ మూర్తి, ఎమ్మెల్యే పులపర్తి నారాయణమూర్తి, మాజీ శాసనసభ్యులు బండారు సత్యానందరావు, డిసిఎమ్ఎస్ చైర్మన్ కెవి సత్యనారాయణరెడ్డి, ఎస్‌పి విశాల్‌గున్ని, తహశీల్దారు బి.వేంకటేశ్వరరాజు, ఎమ్‌పిడిఓ జగదాంబ, అగ్రికల్చరల్ ఏఓ బి. మీన ఏఎస్‌పి.లు ఎస్‌వి శ్రీధర్, ఎస్.కె. చక్రవర్తి, డిఎస్‌పి ఏవిఎల్ ప్రసన్నకుమార్, ఎమ్‌పిపి కోట చెల్లయ్య, జెడ్‌పిటిసి సాకా ప్రసన్నకుమార్, ధరనాల రామకృష్ణ, సిఐ బొక్కా పెద్దిరాజు, ఎస్సైలు సిహెచ్ విద్యాసాగర్, నాగార్జునరాజు, రాము, హరేష్ కుమార్, జ్యోషి, ఏఎస్సైలు ఆర్‌వి రెడ్డి, ప్రకాష్, సర్పంచ్‌లు, కార్యదర్శులు, పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నవరత్నాలుతోనే రాష్ట్రాభివృద్ధి

**ప్రజల సంక్షేమం గాలికి.. పథకాలు పక్కదారి..**



విశాఖపట్నం : జగనన్నకు తోడుగ రావాలి.. జగన్-కావాలి, జగన్ గడపగడపకు, జగనన్న నవరత్నాలు కార్యక్రమం విశాఖ దక్షిణ నియోజకవర్గం 25 వ వార్డ్‌లో 98, 99, 100 బూత్ లక్ష్మీ టాకీస్, వడవీది , చిలకపేట , పద్మ నాగర్, ఎం.వి. డి. ఎం హైస్కల్ ప్రాంతాల్లో అధ్యక్షుడు తాతారావు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దక్షిణ నియోజకవర్గ వైయస్సార్ సీపీ సమన్వయకర్త డాక్టర్ పీవీ రమణమూర్తి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. అనంతరం ఇంటి ఇంటికి వెల్లి జగనన్న నవరత్నాలు లపై ప్రజలకు అవగాహన కల్పించారు. బడుగు బలహీన వర్గాలకు చెందిన ప్రజలకు రాజ్యాంగం ప్రసాదించిన సంక్షేమ ఫలాలు క్రింది స్థాయిలో అందిననాడే రాష్ట్రం అభివృద్ధి పథంలో నడుస్తోంది అని అన్నారు. నేటి పాలకుల రాజ్యాంగ విలువలను పక్కనపెట్టి , ఎన్నికలలో అధికారమే ద్వేయంగా తప్పుడు వాగ్దానాలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన తర్వాత ఇచ్చిన హామీలు మరచి స్వలాభంకోసం పోటీపడి ప్రజల సంక్షేమం గాలికి వదిలేస్తున్నరని ఎద్దవా చేశారు.

వీటి అన్నిటికి సమాధానంగా జగనన్న నవరత్నాలు రూపొందిం చారన్నారు. రాష్టంలోని ప్రతివాక్కరికి సంక్షేమఫలాలు అందించాలనే జగనన్న కళలకు ప్రతిరుపమే ఈ నవరత్నాలు . రానున్న ఎన్నికల్లో జగనన్న కు మీరందరు దీవించి సీఎం ను చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధికార ప్రతినిధి జాన్ వెస్లీ, లండ రమణ, సుబ్రహ్మణ్యం, ఎస్.కె యాసిన్, ఏ. సుబ్బారెడ్డి , బేగం బోని దేవా మరియు అధిక సంఖ్యలో మహిళలు పాల్గున్నారు.



శ్రీ దుర్గా నవరాత్రులు సందర్భంగా 20వ వార్డు అంతోని నగర్ ఏరియాలో గల అమ్మవారిని దర్శించుకున్న విశాఖ సౌత్ సమన్వయకర్త డాక్టర్ పైడి వెంకటరమణమూర్తి. పాల్గొన్న వార్డు మహిళ అద్యక్షురాలు నీలాపు లక్ష్మీ, వార్డు అద్యక్షులు పీతల వాసు.

# తొలిరోజు విండీస్‌దే

- కోహ్లీసేనకు ఛేజ్ ఛాలెంజ్ : విండీస్ 295/7
- రోస్టన్ ఛేజ్ (98 నాటౌట్) వీరోచిత బ్యాటింగ్
- గట్టి పోటీనిచ్చిన వెస్టిండీస్



హైదరాబాద్: విండీస్ నిలిచింది. అనుకున్నంత తేలికగా ఆ జట్టేమీ లొంగిపోలేదు. ఉప్పల్ వేదికగా జరుగుతున్న రెండో టెస్టు, తొలి ఇన్నింగ్స్‌లో కోహ్లీసేనకు గట్టిపోటీనిచ్చింది. మొదటి సెషన్‌లో భారత్ ఆధిపత్యం చెలాయించగా రెండో సెషన్‌లో రెండు జట్లూ కఠినంగా పోటీపడ్డాయి. మూడో సెషన్‌లో మాత్రం కరీబియన్ జట్టుదే ఆధిపత్యం. రోస్టన్ ఛేజ్ (98 బ్యాటింగ్; 174 బంతుల్లో 7x4, 1x6), జేసన్ హోల్డర్ (52; 92 బంతుల్లో 6x4) అద్భుతంగా పోరాడారు. తొలి రోజు ఆట ముగిసే సరికి ఆ జట్టును 295/7తో నిలిపారు.

**ఆరంభంలో పడ్డా..**

టాస్ గెలిచి బ్యాటింగ్ ఆరంభించిన విండీస్‌కు శుభారంభం దక్కలేదు. 32 పరుగులకే ఓపెనర్ కీరన్ పావెల్ (22) ఔటయ్యాడు. కుల్‌దీప్ యాదవ్ అతడిని ఎల్బీగా పంపించాడు. మరో ఓపెనర్ క్రెయిగ్ బ్రాత్‌వైట్ (14) జట్టు స్కోరు 52 వద్ద అశ్విన్ బౌలింగ్‌లో వెనుదిరిగాడు. ఆ తర్వాత క్రీజులోకి వచ్చిన షై హోప్ (36), సునిల్ అంబ్రోస్ (18), హెట్‌మెయిర్ (12) స్వల్ప స్కోర్లకే వెనుదిరిగారు. దీంతో భోజన విరామానికి ఆ జట్టు 86/3తో నిలిచింది.

**సూపర్ ఛేజ్**

భోజన విరామం తర్వాత క్రీజులోకి వచ్చిన రోస్టన్ ఛేజ్ (98) నిలకడగా ఆడాడు. షేన్ డోవ్రిచ్ (30)తో కలిసి వికెట్ల పతనాన్ని అడ్డుకున్నాడు. ఆరో వికెట్‌కు 69 పరుగుల భాగస్వామ్యం అందించాడు. తేనీటి విరామానికి అర్ధశతకం సాధించి విండీస్‌ను 197/6తో నిలిపాడు. కుదురుకున్న ఈ జోడీని డోవ్రిచ్‌ను ఔట్ చేయడం ద్వారా ఉమేశ్ విడదీశాడు. ఇక త్వరగా వికెట్లు పడతాయి అనుకున్న దశలో జేసన్ హోల్డర్ (52) భారత బౌలర్ల సహనాన్ని పరీక్షించాడు. ఓ వైపు ఛేజ్, మరోవైపు హోల్డర్ నిలకడగా పరుగులు సాధించారు. వీరిద్దరూ ఏడో వికెట్‌కు 104 పరుగుల కీలక భాగస్వామ్యం అందించారు. ఆచితూచి ఆడిన హోల్డర్ అర్ధశతకం బాదేశాడు. ఆ తర్వాత 2 పరుగులకే ఉమేశ్ బౌలింగ్‌లో ఔటయ్యాడు. దేవేంద్ర బిషు (2 బ్యాటింగ్) నైట్‌వాచ్‌మన్‌గా వచ్చాడు. తొలి రోజు ఆట ముగిసేసరికి విండీస్ 295/7తో నిలిచింది. ఉమేశ్ యాదవ్, కుల్‌దీప్ యాదవ్ తలో 3 వికెట్లు తీశారు. అరంగేట్రం చేసిన పేసర్ శార్దూల్ ఠాకూర్ తొడకండరాల గాయంతో 10 ఓవర్లకే మైదానం వీడాడు.

సింహ వాహనంపై

# యోగ నరసింహుడి అవతారంలో..



తిరుమల : తిరుమల శ్రీ వేంకటేశ్వరస్వామివారి నవరాత్రి బ్రహ్మోత్సవాల్లో మూడో రోజైన శుక్రవారం ఉదయం అనంత తేజో మూర్తి అయిన మలయప్ప స్వామి సింహ వాహనంపై యోగ నరసింహుడి అవతారంలో భక్తులకు అభయమిచ్చారు. ఉదయం 9 గంటల నుంచి 11 గంటల వరకు స్వామివారు నాలుగు మాడ వీధుల్లో విహరించి భక్తులకు దర్శనభాగ్యం కల్పించారు. వాహనం ముందు గజరాజులు నడుస్తుండగా, భక్తజన బృందాలు భజనలు, కోలాటాలు, జీయ్యంగార్ల ఘోష్టితో స్వామివారిని కీర్తిస్తుండగా, మంగళవాయిద్యాల నడుమ స్వామివారి వాహనసేవ కోలాహలంగా జరిగింది. భక్తులు అడుగడుగునా కర్పూరహారతులు సమర్పించి శ్రీవారిని దర్శించుకున్నారు.

ఈ సందర్భంగా భారత పోస్టల్ శాఖ రూపొందించిన సింహ వాహనం పోస్టల్ కవర్‌ను తితిదే కార్యనిర్వహణాధికారి అనిల్‌కుమార్ సింఘాల్ ఆవిష్కరించారు. శ్రీవారు మూడో రోజు ఉదయం దుష్టశిక్షణ, శిష్టరక్షణ కోసం సింహంపై కూర్చొని ఊరేగారు. సింహం పరాక్రమానికి, ధైర్యానికి, తేజస్సుకు, ఆధిపత్యానికి, మహాధ్వనికి సంకేతం. ఉదయం నిద్ర లేవగానే దర్శించే వస్తువుల్లో 'సింహదర్శనం' అతి ముఖ్యమైనది. సింహ రూప దర్శనంతో పైన పేర్కొన్న శక్తులన్నీ చైతన్యవంతమవుతాయి. సోమరితనం నశించి పట్టుదలతో ప్రవర్తించి సర్వత్రా విజయులమై ఆధిపత్యంతో రాణించే స్ఫూర్తి సిద్ధిస్తుంది. 'అజ్ఞానంతో ప్రవర్తించే దుష్టులను హరించడంలో నేను, నా వాహనమైన సింహమూ సమాన ప్రయత్నంతో ఉంటామని' ఈ సింహ వాహనోత్సవం ద్వారా శ్రీవారు నిరూపిస్తున్నారు.

# శ్రీ కాత్యాయన్యై నమః

ఘనంగా 3వ రోజు శరన్నవరాత్రి ఉత్సవాలు

శ్రీ శారదా పీఠాధిపతి స్వరూపానందేంద్ర సరస్వతీ మహాస్వామి



విశాఖపట్నం: ఏరూపాల్లో కొలిచినా పరాశక్తి ఒకటి. కాత్యాయనీ దేవిని మనస్ఫూర్తిగా కొలిచినట్లైతే స్త్రీలకు సర్వసౌభాగ్యాలు ప్రసాదించి పుత్రపౌత్రాదులను కలుగజేస్తుందని కావున్న శరన్నవరాత్రులలో భాగంగా అమ్మవారిని 3వ రోజు కాత్యాయనీ అమ్మవారిగా తలచి విశేషంగా పూజలు, అభిషేకాలు నిర్వహించినట్లు షణ్మత స్థాపనాచార్య జగద్గురు శంకరాచార్య విశాఖ శ్రీ శారదా పీఠాధిపతి స్వరూపానందేంద్ర సరస్వతీ మహాస్వామి వారు పేర్కొన్నారు.

శ్రీ శారదా పీఠ ప్రాంగణంలో శ్రీ శారదా శరన్నవరాత్రి మహోత్సవాలలో భాగంగా మూడవ రోజు అమ్మవారిని కాత్యాయనీ దేవిగా తలచి పూజ చేశారు. ఇందులో భాగంగా తొలుత గోపూజ, గణపతి పూజ, పుణ్యాహవచన కార్యక్రమాలను ప్రారంభించి అనంతరం అమ్మకు చండీహోమం, శ్రీచక్రార్చన వైభవంగా నిర్వహించారు. సాయంత్రం మహిళలందరూ సామూహిక కుంకుమ పూజలు భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. అనంతరం సువాసినీ పూజ కూడా నిర్వహించారు. స్వామి వారు అమ్మవారికి ఏకాదశ హారతులు సమర్పించి భక్తులకు తీర్థ ప్రసాదాలు అందించారు. ఇక్కడ 15వ తేదీన సామూహిక అక్షరాభ్యాసం మరియు విద్యార్థినీ విద్యార్థులచే సరస్వతీ పూజ నిర్వహించబడునని శ్రీచరణులు తెలిపారు.

# ఘణంగా గంటా సతీమణి పుట్టినరోజు వేడుకలు



భీమునిపట్నం : స్థానిక గంటా క్యాంపు కార్యాలయంలో మంత్రి గంటా శ్రీనివాసరావు సతీమణి గంటాశారద పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళానాయకులు, టిడిపి నాయకులు ఆమెకి శుభాకాంక్షలు తెలియజేశారు. ముందుగా ఆమె కేక్ కట్ చేసి అందరికీ పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో మాజీ చైర్ పర్సన్ కొప్పల. ప్రభావతి, జిల్లా తెలుగు మహిళా అధ్యక్షురాలు కురిమిన లీలావతి, ఆనందపురం ఎం.పి.పి చెన్నా వరలక్ష్మి,జిల్లా కమిటీ సభ్యురాలు మంగాదేవి, జిల్లా మహిళా కమిటీ సభ్యులు సరోజిని, జహనారా, బోయి. రమాదేవి, పద్మ, భీమిలి డివిజన్ టీడీపీ అధ్యక్షులు గంటానూకరాజు, మారోజు సంజీవ్, సత్తరపు వాయునందన తదితరులు పాల్గొన్నారు.

# కృషి, పట్టుదలతో విజయం సాధించాలి

## ఎలయన్స్ విద్యార్థుల ఫ్రెషర్స్ డే వేడుకల్లో డైరెక్టర్ సతీష్



విశాఖ సిటీ: విద్యార్థుల కృషి, పట్టుదలతో ఉత్తమ భవిష్యత్తు సాధించాలని ఎలయన్స్ కాలేజ్ ఆఫ్ మేనేజ్‌మెంట్ మరియు హోటల్ మేనేజ్‌మెంట్ సంస్థ వ్యవస్థాపకుడు, డైరెక్టర్ డా. కొల్ల సతీష్ కుమార్ పేర్కొన్నారు. శుక్రవారం ఎలయన్స్ కాలేజ్ ఆఫ్ మేనేజ్‌మెంట్ మరియు హోటల్ మేనేజ్‌మెంట్ విద్యార్థులచే ఫ్రెషర్స్ డే మరియు క్రిస్టల్ జూబ్లీ సెలబ్రేషన్స్ ఉడా చిల్డ్రన్ థియేటర్, సిరిపురం, విశాఖపట్నంలో నిర్వహించబడింది. ఈ సందర్భంగా సంస్థ వ్యవస్థాపకుడు, డైరెక్టర్ డా. కొల్ల సతీష్ కుమార్ జ్యోతి ప్రజ్వలన గావించారు. అనంతరం ప్రథమ సంవత్సరం విద్యార్థినీ విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సంస్థ విజయానికి విద్యార్థులు, అధ్యాపకుల కృషి ఎంతగానో ఉందన్నారు. అనంతరం హోటల్ మేనేజ్‌మెంట్ విభాగ ప్రిన్సిపాల్ కార్తీక్ పండా మాట్లాడుతూ విద్యార్థుల కృషి ఫలితంగా ఉత్తమ ఫలితాలు సాధించడం జరుగుతోందని, తద్వారా వారంతా ఉజ్వల భవిష్యత్తు పొందగలుగుతున్నారన్నారు.

తరువాత బిజినెస్ మేనేజ్‌మెంట్ ప్రిన్సిపాల్ శ్రీనివాసరావు ప్రసంగిస్తూ విద్యార్థులు ఉన్నతోద్యోగాలు సాధించేందుకు తమ సంస్థ సరియైన వసతులు కల్పిస్తూ ఉపాధి అధికారిని కూడా నియమించడం జరిగిందన్నారు.

సీనియర్ కార్యనిర్వహణాధికారి శ్రీనివాస్ మాట్లాడుతూ విద్యార్థులకు చదువుతో పాటు సాంస్కృతిక కార్యక్రమాలు కూడా నిర్వహించడం వలన యూనివర్శిటీ స్థాయిలో ఉన్నతంగా నిలిచిందన్నారు.

ఈ కార్యక్రమంలో విద్యార్థుల పాటలు, నృత్యాలు, నాటికల ప్రదర్శన అందరినీ అలరించాయి.



ప్రపంచ బ్యాంకు విడుదల చేసిన మానవ మూలధన సూచీ (హ్యూమన్ క్యాపిటల్ ఇండెక్స్) జాబితాలో భారత్‌కు 115వ స్థానాన్ని ఇచ్చింది. వివిధ ప్రమాణాల ఆధారంగా 157 దేశాల జాబితాలో భారత్‌కు 115వ స్థానాన్ని కేటాయించింది.

LOANS / లోన్స్
HAPPY HOMES
We arrange Business Loans
Mortgage Loans
Home Loans, Personal Loans
and Pvt. Loans... Etc.,
94902 33750




# గోపాలపట్నం ఇండోర్ స్టేడియం ప్రారంభం



గోపాలపట్నం : జిల్లా పరిషత్ పాఠశాల క్రీడా మైదానంలో రూ. 3.5 కోట్లతో నిర్మించిన ఇండోర్ స్టేడియం ఘనంగా ప్రారంభమైంది. కార్యక్రమంలో పాల్గొన్న ముఖ్య అతిధులు జివిఎంసి కమిషనర్ హరినారాయణన్, నగర పోలీసు కమిషనర్ మహేష్ చంద్ర లడ్డా, వీఎంఆర్‌డిఏ కమిషనర్ బసంత్ కుమార్, పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే గణబాబు ఇండోర్ స్టేడియంను ప్రారంభించి శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. కార్యక్రమంలో ద్రోణాచార్య అవార్డు గ్రహీత వెంకటేశ్వర్లు, రాష్ట్ర వెయిట్ లిఫ్టింగ్ అధ్యక్షుడు కంచరాన సూర్యనారాయణ, సీఎంఆర్ అధినేత మావూరి వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.






VIJAYABHANU - Visakhapatnam
Editor : B. Chandra Sekhar, Printed and Published by him on behalf of **VIJAYABHANU PUBLICATIONS PVT. LTD.,** Published and Printed at **VIJAYABHANU PRESS,** D.No. 9-3-17, Pithapuram Colony, Visakhapatnam - 530 003.
R.N.I. No. 32157/77. Postal Regd. No. J/VM-RNP/32 K Phone : 2564353, Fax : 0891-2569004 K e-mail: vijayabhanudaily@gmail.com